నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 12 , జూలై 2023
16 పేజీలు

## కోదాడ ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా అప్‌గ్రేడ్



16 లో..

## విద్యార్థులకు సరిపడా అందని
# పాఠ్య, నోట్ పుస్తకాలు

- ముమ్మరంగా కొనసాగుతున్న విద్యాభోధన
- నేటికి 76 శాతం పాఠ్య, 64.3 శాతం నోట్ పుస్తకాల పంపిణీ

**నడిగూడెం, ప్రభాతవార్త**
పాఠశాలలు ప్రారంభం నాటికి పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులందరి చేతుల్లో పుస్తకాలు ఉంటాయని హామీ ఇచ్చింది. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అయినా నేటికీ సరిపడా పాఠ్య పుస్తకాలు అందకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవైపు తరగతులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరో వైపు పాఠ్య, నోట్ పుస్తకాలు లేక విద్యలో వెనుకబడి పోతున్నారు. ఈ నెలాఖరులో ఎఫ్ఎ-l పరీక్షలు కూడా నిర్వహించనున్నారు. విద్యాశాఖ జారీ చేసిన క్యాలెండర్ ప్రకారం పరీక్షలు నిర్వహించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిద్ధమవుతున్నారు. సూర్యాట జిల్లాలో 904 పాఠశాలలు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం 5,79,090 పాఠ్య పుస్తకాలు అవసరమని విద్యాశాఖ అధికారులు ఇండెంట్

2లో...




## ఆలోచన గొప్పదే..
# ఆచరణలో శూన్యం ..!!

- ఉత్సవ విగ్రహాలుగా రైతు వేదికలు
- అందుబాటులో లేని శాస్త్రవేత్తలు

**నల్లగొండటౌన్, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రైతు వేదికలు ఫలితాలను ఇవ్వలేకపోతున్నాయి. నిర్మాణం చేపట్టి నెలలు గడుస్తున్నా ఎలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడంతో నిరుపయోగంగా మిగిలిపోతున్నాయి. జిల్లావ్యాప్తంగా రూ.3 కోట్ల 80లక్షల వ్యయంతో 140 రైతు వేదికలు నిర్మాణాలు చేపడుతుండగా వీటిలో 80శాతం వరకు రైతు వేదికలు పూర్తయ్యాయి. మిగతా 20శాతం రైతు వేదికలు వివిధ దశలలో నిర్మాణాలు చేపడుతుండగా నిర్మాణాలు పూర్తి చేసిన భవనాలు 50శాతం వరకు ప్రారంభానికి నోచుకోలేదు. మౌలిక వసతులు క ల్పించకపోవడంతో అధికారులు ఎలాంటి సమావేశాలు నిర్వహించడం లేదు. రైతులను సంఘటితం చేసేందుకు, శిక్షణ తరగతులను అందించేందుకు, వ్యవసాయ మెళకువలు తెలియజేసేందుకు గ్రామాలలో ఒక వేదిక అవసరమని ప్రభుత్వం నిర్ణయించి రైతు వేదికలను

2లో...




## కాంగ్రెస్ రాజకీయ
# రణరంగం

### కాక పుట్టిస్తున్న మునుగోడు

- పార్టీ పరిస్థితి గందరగోళం, కార్యకర్తలంతా అయోమయం
- కోవర్టు నువ్వే.. కాదు నువ్వే.. లేదు నువ్వే..అంటూ విమర్శలు
- అధిష్టానం పట్టింపు లేక అంతా ఆగం



**మునుగోడు, ప్రభాతవార్త :** మునుగోడు కాంగ్రెస్‌లో రాజకీయం రోజు రోజుకు రణరంగంగా మారుతుంది. నేనంటూ నేనని మునుగోడులో కార్యకర్తలు బలం పెంచుకుంటున్నారు. నియోజకవర్గంలోని పదవులను నా వర్గానికి ఇవ్వాలి.. లేదు నా వర్గానికి ఇవ్వాలంటూ ఒకరిపై మరొకరు అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తున్నారు. మునుగోడు కాంగ్రెస్ పార్టీ 40 ఏళ్లుగా పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కనుసన్నలలో రాజకీయం నడిచింది. గోవర్ధన్‌రెడ్డి మరణించిన తర్వాత ఆయన కుమార్తె పాల్వాయి స్రవంతిరెడ్డి రాజకీయ ప్రస్థానం మొదలైంది. కాంగ్రెస్ పార్టీ తరపున మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో

2లో...

## చింతలపాలెంలో
# ఘోర విషాదం

- ఆంధ్రలో వీరవల్లి వద్ద రోడ్డు ప్రమాదం
- ఇద్దరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు
- గ్రామంలో అలుముకున్న విషాదం





2లో...

# విద్యార్థులకు సరిపడా అందని పాఠ్య, నోట్ పుస్తకాలు

మొదటి పేజీ తరువాయి

పంపారు. ఇప్పటి వరకు 4,44,170 పాఠ్య పుస్తకాలు మాత్రమే ఆయా పాఠశాలలకు చేరాయి. 76 శాతం పాఠ్య పుస్తకాలు అందినట్లు, మిగిలిన 24 శాతం పాఠ్య పుస్తకాలు త్వరలో రానున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. ఆయా మండలాలకు పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు అందకపోవడంతో విద్యార్థులు చదువులో వెనుకబడి పోతున్నారు. యూనిఫామ్ అందజేశారు. పాఠ్య పుస్తకాలు మాత్రం సరిపడా ఇవ్వకపోవడంతో నష్టపోతామంటున్నారు. ఇదిలా ఉండగా ఈ విద్యాసంవత్సరం 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను అందజేస్తామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు. జిల్లాలో 3,27,600 నోట్ పుస్తకాలు అవసరమని అధికారులు ఇండెంట్ పంపగా ఇప్పటి వరకు 2,10,650 నోట్ పుస్తకాలు మాత్రమే విద్యార్థులకు చేరాయి. 64.3 శాతం నోట్ పుస్తకాలను ఆయా మండలాల్లో పంపిణీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులకు నోట్ పుస్తకాల అవసరం ఎంతగానో ఉంది. విద్యాశాఖ ప్రకటించిన క్యాలెండర్ ప్రకారం ఈ నెలాఖరులో ఎఫ్ఎ -1 పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించి ఫెయిర్, ప్రాజెక్టు నోట్స్‌లు పూర్తిగావించాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలకు సంబంధించి ప్రశ్నలు, జవాబులు, ప్రాజెక్టు పని నోట్స్‌లో రాసి చూపిస్తేనే మార్కులు ఇస్తారు. ఫెయిర్, ప్రాజెక్టు పనికి 5 మార్కుల చొప్పున ఇవ్వనున్నారు. నోట్స్‌లు ఇవ్వకపోవడంతో బయట కొనుగోలు చేసుకోవాలంటే ధరలు పెరిగిన నేపథ్యంలో పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం నోట్ పుస్తకాలు అందజేస్తున్నందున బయట కొనుగోలు చేసుకుంటే ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని విద్యార్థులు అంటున్నారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు పూర్తి అయినందున అధికారులు స్పందించి వెంటనే పాఠ్య, నోట్ పుస్తకాలను పంపిణీ చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన పాఠ్య, నోట్ పుస్తకాలను వెంటనే ఎప్పటికప్పుడు ఆయా మండలాలకు చేరవేస్తున్నట్లు అధికారులు అంటున్నారు. ముద్రణలో జాప్యం జరుగుతుండడంతో విద్యార్థులు పుస్తకాల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మాత్రం ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నిరుత్సాహానికి గురి కావాల్సి పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు – మన బడి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను ఒనగూరుస్తున్నారు. అదే విధంగా బడి బాట కూడా నిర్వహిస్తుండడంతో పాఠశాలల్లో విద్యార్థులు చేరుతున్నారు. ఈ ఏడాది బడిబాట ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని అధికారులు అంటున్నారు. బడి బాటే కాకుండా మన ఊరు – మన బడితో సౌకర్యాలు కలగడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో నేటికీ సరిపడా పాఠ్య, నోట్ పుస్తకాలు అందకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు రాగి జావ కూడా అందిస్తున్నారు. వారంలో మూడు రోజులు రాగి జావను అందిస్తుండడంతో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వస్తున్నారు. అన్ని సౌకర్యాలు కల్పించినప్పటికీ పాఠ్య, నోట్ పుస్తకాలు పూర్తి స్థాయిలో అందకపోవడంతో విద్యార్థులు నిరుత్సాహపడుతున్నారు. .

# ఆలోచన గొప్పదే.. ఆచరణలో శూన్యం ..!!

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన రైతు వేదికలు నిర్మాణాల వరకు మాత్రమే పరిమితమయ్యాయి. పూర్తి చేసిన రైతు వేదికలను ప్రారంభించకపోవడం, కొన్ని గ్రామాలలో అసంపూర్తిగా రైతు వేదికలను నిర్మించడం, సమావేశాలు నిర్వహించేందుకు కనీస సదుపాయాలు లేకపోవడంతో రైతు వేదికలు నిరుపయోగంగా మారిపోయాయి. దీంతో గ్రామాలలో రైతు వేదికల నిర్మాణాలు చేపట్టి నప్పటి రైతులు సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలంటే పంచాయితీ కార్యాలయాల్లో, రచ్చకట్టల వద్ద, చెట్ల కింద నిర్వహించుకునే పరిస్థితులు ఇంకా కొనసాగుతున్నాయి..

**జిల్లాలో 140 రైతు వేదికలు..**

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం 140 రైతు వేదికల నిర్మాణాలు చేపట్టేందుకు నిధులను విడుదల చేసింది. ఒక్కొక్క రైతు వేదికకు రూ.22 లక్షల చొప్పున మొత్తం రూ.3 కోట్ల 80లక్షలు ఖర్చు చేసింది. 5వేల ఎకరాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి ఆ క్లస్టర్ల పరిధిలోగల గ్రామాలలో రైతు వేదికల నిర్మాణాలు చేపట్టారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా రైతు వేదికల ఏర్పాట్లను చేపట్టారు. సమావేశాలను నిర్వహించేందుకు విశాలమైన హాలు, రైతుసమన్వయ సభ్యులకు ప్రత్యేక గదులు, ధాన్యాన్ని, పనిముట్లను నిలువ చేసేందుకు గోదాంలను రైతువేదికల్లో ఏర్పాటు చేశారు.

**నిరుపయోగంగా రైతు వేదికలు..**

ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టిన రైతు వేదికలు కేవలం ఉత్సవ విగ్రహాలుగా మాత్రమే మిగిలిపోయాయి. 80శాతం వరకు రైతు వేదికలను పూర్తి చేసినా సగానికిపైగా ప్రారంభానికి నోచుకోలేదు. రైతు వేదికలలో కనీస సదుపాయాలు లేదు. వ్యవసాయాధికారులు నిర్వహణ బాధ్యతలు చేపట్టకపోవడంతో, రైతు సమితి సభ్యులు పట్టించుకోకపోవడంతో రైతు వేదికలు నిరుపయోగంగా మిగిలిపోయాయి.

**అందుబాటులో లేని శాస్త్రవేత్తలు..**

రైతు వేదికలు ఊరికి దూరంగా ఉండటం, శాస్త్రవేత్తలు కార్యక్రమాలు చేపట్టకపోవడం, సమావేశాలకు కావలసినసదుపాయాలు లేకపోవడంతో నిరుపయోగంగా ఉండిపోయాయి. ఏఈవోలు శిక్షణ ఇచ్చేందుకు మా త్రమే ఉపయోగపడుతున్నాయి. ఒక్కో కేంద్రానికి 120 కుర్చీలు, టేబుల్స్, బీరువా, మైక్, జాలీ కుర్చీలు అవసరం ఉండగా ఏవీ ఏర్పాటు చేయలేదు.

**పనులు పూర్తి చేస్తాం..**

**జెడిఏ సుచరిత..**



జిల్లాలో అసంపూర్తిగా జరుగుతున్న రైతు వేదికల పనులను త్వరలోనే పూర్తి చేస్తాం. ప్రారంభం గాని రైతు వేదికలను ప్రభుత్వ అనుమతితో వెంటనే ప్రారంభిస్తాం. రైతు వేదికలలో అసరమయ్యే మౌలిక వసతులను త్వరలో ఏర్పాటు చేస్తాం.

## కాంగ్రెస్ రాజకీయ రణరంగం... కాక పుట్టిస్తున్న మునుగోడు

మొదటి పేజీ తరువాయి

నిలుస్తూ కేడర్‌ను కాపాడుకుంటూ వచ్చింది. 2018 సాధారణ ఎన్నికలలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అయితే మునుగోడును అభివృద్ధి చేస్తానంటూ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరిన విషయం విదితమే. మునుగోడుఉప ఎన్నికలలో నారాయణపురం మండలానికి చెందిన చల్లమల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీకి పరిచయమయ్యారు.తెలంగాణ ఉద్యమనేత పున్న కైలాష్‌నేత, చల్లమల కృష్ణారెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఆశించినా ఫలితం దక్కలేదు. గతం నుంచి కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తున్న పాల్వాయి స్రవంతిరెడ్డికి ఉప ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం దక్కినా విజయం సాధించలేకపోయింది. అప్పటినుండి చల్లమల కృష్ణారెడ్డి తన అడ్డాగా మార్చుకోవడం కోసం నియోజకవర్గంలోని కార్యకర్తలకు మంచి చెడులకు ఆర్థిక సహాయాలు చేస్తూ అదిష్టానానికి చేరువయ్యారు. రాష్ట్ర అధిష్ఠానం ఆయనను గుర్తించి టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా చల్లమల కృష్ణారెడ్డికి అవకాశం కల్పించడంతో మునుగోడులో వర్గపోరు మొదలైంది. మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్‌ను నేనే అంటూ అధిష్ఠానం ఆదేశాలు లేకున్నా నియోజకవర్గంలోని మండల అధ్యక్ష పదవులను, ఇతర పదవులను చల్లమల కృష్ణారెడ్డి కోవర్టులకు కట్టబెట్టాడంటూ గత వారం రోజులుగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేతతో కలిసి పాల్వాయి స్రవంతి గాంధీభవన్‌లో పదవులను రద్దు చేయాలంటూ ధర్నా నిర్వహించారు. రాష్ట్ర నాయకత్వం కలుగజేసుకొని విచారిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయమై ఇరు వర్గీయులు కోవర్టులు నేను కాదు నువ్వే.. లేదు. నువ్వే .. అంటూ ఒకరిపై ఒకరు బహిరంగంగా విమర్శలు చేసుకుంటున్నారు. చల్లమల వర్గీయులు పున్నాకైలాష్ నేతపై దళిత జన ద్రోహి అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో కైలాష్ నేత వర్గీయులు చల్లమల ఫ్లెక్సీతో మునుగోడు మండలకేంద్రంలో శవయాత్ర చేశారు. ఈ తతంగమంతా చూస్తున్న మునుగోడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అయోమయంగా గందరగోళంగా తయారైంది. మునుగోడులో కాంగ్రెస్ పార్టీ ఆగమవుతుందని పలువురు సీనియర్ నాయకులు ఆవేదనకు గురవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ రణరంగంగా మారి మునుగోడు కాక పుట్టిస్తుంది.

## చింతలపాలెంలో ఘోర విషాదం ..

చింతలపాలెం జూలై 11

ప్రభాతవార్త





ఊరు వెళ్లినవారు తిరిగి వస్తారు అనుకొని ఎదురు చూస్తున్న కుటుంబసభ్యులకు వారి మరణవార్త తెలియడంతో ఒక్కసారిగా కుప్ప కూలిపోయారు. తెల్లవారే సరికి ఇంటికి వస్తామని ఫోన్ల ద్వారా మాట్లాడిన వారు రోడ్డు ప్రమాదంలో చనిపోయారు అనే వార్త విని కుటుంబ సభ్యులు ఒక్కసారిగా అయోమయంలో పడిపోయారు. నిజంగా జరిగిందా..అనే సందిగ్ధంలో గ్రామంలో బంధువులు, స్నేహితులు, నివ్వెరపోయారు. అబద్ధం అయితే బాగుండు అనుకున్నారు. కానీ అదే నిజమైంది. వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన షేక్ మతీన్ (21), షేక్ నాగులు(25), కిరణ్‌కుమార్, రామకృష్ణలు ఆదివారం 9వ తేదీ బొలేరో వాహనంలో యానాం వెళ్లారు. అక్కడి నుండి వారు తిరిగి సోమవారం ఇంటికి వస్తున్న క్రమంలో ఆంధ్ర ప్రాంతంలోని వీరవల్లి గ్రామం వద్ద రోడ్డుపక్కన రాత్రి 11 గంటలసమయంలో వాహనాన్ని నిలిపి పక్కన నిల్చున్నారు. ఇంతలో అటుగా వస్తున్న డిసిఎం రోడ్డు పక్కన బొలేరో వాహనాన్ని ఢీ కొట్టడంతో మతీన్, నాగులు ఇరువురు అక్కడికక్కడే మృతిచెందారు. కిరణ్‌కుమార్‌కు తీవ్రగాయాలు కాగా రామకృష్ణకు ఏమీ జరగలేదు. ఈ ఘటన తెలియడంతో బంధువులు హుటాహుటిన ఆ ప్రాంతానికి వెళ్లారు. మృతి చెందిన మతీన్‌కు వివాహం జరిగి ఒక సంవత్సరం కాగా 3నెలల పాప ఉంది. మృతులు ఇరువురు ఒకే గ్రామం కావడంతో గ్రామంలో శోకసం ద్రంలో నిండిపోయింది.

## యువత సమాజ మార్పు కోసం ఉద్యమించాలి

**-పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడికుమార్**





**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తూ, దోపిడికి గురి చేయడానికి ఉపయోగపడుతున్న అనేక అసమనతలతో కూడుకున్న ప్రస్తుత వ్యవస్థను మార్చి, సమానత్వ సమాజ నిర్మాణం కోసం యువత ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం పోచంపల్లి పట్టణ కేంద్రం కొంతమంది యువకులు పీవైఎల్‌లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిధిగా కుమార్ పాల్గొని మాట్లాడుతూ .. యువత నేడు అనేక చెడు వ్యసనాలకు, బానిస అలవాట్లకు గురవుతున్నారని, సమాజం, ప్రజలు, భవిష్యత్తు కోసం ఆలోచించే స్థితిలో లేదని, ఇది సమాజ పురోగతికి ఆటంకంగా ఉంటుందని, దీన్ని పాలకులు అలుసుగా తీసుకుని ప్రజలను వివిధ రూపాలలో దోచుకోవడానికి పూనుకుంటున్నారని, అన్ని రకాల చెడుకు దూరంగా ఉండి యువత మంచి ఆలోచనతో, యువత నవసమాజ నిర్మాణం కోసం ముందుకు రావాలని కుమార్ పిలుపునిచ్చారు. అనంతరం పీవైఎల్ పోచంపల్లి పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు కేసారం నరసింహ, ప్రధాన కార్యదర్శి పగడాల శివ, కార్యవర్గ సభ్యులుగా నాగసూరిబాబు, పగడాల సతీష్, తాళ్ళ సాయి, దేవతల మహేష్, నోముల శివలన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పుస్తక పఠనంతో ఆలోచనలు మెరుగు: మాదగోని



**చిట్యాల రూరల్, జూలై 11 ప్రభాతవార్త :** విద్యార్థులు పుస్తక పఠనం చేయడం ద్వారా వారిలో ఆలోచన స్థాయి పెరుగుతుందని పఠనోత్సవం రాష్ట్ర పరిశీలకులు మాదగోని శంకరయ్య అన్నారు. మండలంలోని ఆరెగూడెం, బోయగుబ్బ, వట్టిమర్తి గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, వట్టిమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల్లో పఠనోత్సవం కార్య క్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించిన పఠనాసక్తిని పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో ఆయన పుస్తకాలను చదవించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. పదవ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికాన్ని అందజేస్తానని ప్రకటించారు. విద్యార్థులు దారాళంగా చదవడం అలవర్చుకున్నప్పుడే చదువుకు సార్థకత ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన వెంట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉదయ, శ్రీనివాస్‌రెడ్డి, జానకి, దోకూరి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు యాదయ్య, ఆనంద్, సూర్యప్రకాష్, రామకృష్ణ, నీరజ, రాజు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

*చిలుకూరు, జూన్ 11 ప్రభాతవార్త ;*



తెలంగాణ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని సి,ఐ,టి,యుజిల్లా అద్యక్షులు సోంపంగు రాదాకృష్ణ అన్నారు. మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు గ్రామ పంచాయితీ కార్మికులునిర్వహిస్తున్న 6వ రోజు సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులకు పెరుగుతున్న దరలకు అనుగుణంగా కనీస వేతనం పెంచా లన్నారు. పంచాయితీ కార్మికుల హక్కులను హరించే జివో నెంబర్ 51ను సవరించి పర్మినెంట్ చేయ్యాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్క రించే వరకు దశలవారిగా ఆందోళనలు కొనసాగుతాయని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికుల మండల అధ్యక్షులు కట్టెకోల శ్రీనివాసరావు, బండి ఉపేందర్, బత్తిని నాగేంద్రబాబు, తిరు పతయ్య, పుట్టపాక నాగేశ్వరావు,తిరగమల్ల వెంకటేశ్వర్లు, రాయబారపు ఏసు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

*జాజిరెడ్డిగూడెం 11 ప్రభాతవార్త*



వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాహితి అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు ఆధ్వర్యంలో ప్రజలకు సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోదకాలు వ్యాధి సోకిన భాగమును ప్రతిరోజు శుభ్రపరుచుకోవాలన్నారు. బోదకాలు వ్యాధిగ్రస్తులకు ఎంఎండిపి కిట్లు అందజేశారు. ఈ కిట్టును బోదకాలు వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శీరీష, ప్రియాంక, సిహెచ్ఓ చరణ్, హెచ్ఈఓలు షాబుద్దీన్, నర్సయ్య, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏఎన్ఎం సైదమ్మ, శకుంతల, ఆశాలు సైదమ్మ, వసంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను తప్పుదోవ పట్టించడానికి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

*జాజిరెడ్డిగూడెం 11 ప్రభాతవార్త*



రైతులను తప్పుదోవ పట్టించడానికి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మల దహనం చేస్తున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. మంగళవారం అర్వపల్లిలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతులకు 24 గంటల కరెంట్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చి తీరుతుందని అమెరికాలో ఎన్నారైల సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 8 గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చిన రైతులకు సరిపోతుందని అన్నారే తప్ప మూడు గంటలు ఇవ్వాలని అనలేదన్నారు. రాజకీయంగా లబ్ధి పొందడానికి బిఆర్ఎస్ పార్టీ ఆయన దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్‌కు కట్టుబడి ఉందన్నారు. రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ పార్టీ వక్రీకరించి మాట్లాడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు సతీష్ యాదవ్, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా నియంత్రణపై అవగాహన ర్యాలీ

*అడ్డగూడూరు 11 ప్రభాతవార్త*




ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకోని పిహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి తెలంగాణ చౌరస్తా వరకు జనాభా నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మేము ఇద్దరం మాకు ఒకరు అనే నినాదంతో ముందుకెళ్తే జనాభా నియంత్రణకు సాధ్యమవుతుందని సూచించారు. కుటుం బాలు పరిమితంగా ఉన్నప్పుడే ఆర్థికంగా ముందంజ వేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎంఓ వనజాత, పిహెచ్ఎన్ శారద, హెచ్‌వి సరోజ, హెచ్ఏ రాజీవ్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణారెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి పిల్లల చదువులకు ఎమ్మెల్యే ఆర్థికసాయం

*అడ్డగూడూరు 11 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కోటమర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తుక్కాని మధురెడ్డి గత మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మృతుడి పిల్లల చదువుల కొరకు రూ.25 వేల నగదును పంపించారు. వీటిని కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం మృతుడి ఇంటికి వెళ్లి ఆయన తండ్రి తుక్కాని సోమనర్సింహారెడ్డికి అందజేశారు. ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మాదాసు ఆంతోని, మండల నాయకులు పాశం విష్ణువర్ధన్‌రావు, గ్రామశాఖ అధ్యక్షుడు చిత్తలూరి నరేష్ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ

*తిరుమలగిరి 11 ప్రభాతవార్త*

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కీటక జనిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ సాహితి ఫైలేరియా, మర్బలిటి మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో ఫైలేరియా కేసులకు సబ్బులు, బకెట్, జగ్గు, టబ్బు, టవల్, స్టూల్ ఇచ్చి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, హెచ్ఈఓలు సాబుద్దీన్, నర్సయ్య, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

*తిరుమలగిరి 11 ప్రభాతవార్త*



జనాభా పెరుగుదలను నియంత్రించడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ప్రపం జనాభా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా పెరుగుదల వలన వచ్చే సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి డాక్టర్ సురేష్‌కుమార్, సభ్యులు రామచంద్రన్‌గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, బర్ల వెంకటేశ్వర్లు, అయిత శ్రీనివాస్, నాగచారి, లక్ష్మణ్, సోమేష్, సంతోష్, గిరి, సుందర్, కాకి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అనుమానస్పదస్థితిలో వ్యక్తి మృతి

*తిరుమలగిరి 11 ప్రభాతవార్త*



అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన తిరుమలగిరి మున్సిపాల్టీలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు జనగామకు చెందిన సయ్యద్ జలీల్‌గా గుర్తించారు. మృతుడు రెండు నెలల క్రితం తిరుమలగిరికి వచ్చి తన కుటుంబ సభ్యులతో మాలిపురం రోడ్డులో గుడిసెలు వేసుకొని గ్యాస్ స్టవ్ రిపేర్ చేసుకుంటూ జీవనం సాగి స్తున్నాడు. మృతుడి భార్య సంవత్సరం క్రితం చనిపోయింది. అతనికి నలుగురు ఆడపిల్లలు ఉన్నారని తెలిపారు. ఈ నెల 8న మృతుడు రాత్రి 11 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మృతుని బంధువులు, చుట్టుపక్కల వారి ఇండ్లలో వెతికిన ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం జనగామ, సూర్యాపేట రహదారి పక్కన మహేంద్ర ట్రాక్టర్ షోరూం సమీపంలో అతని మృతదేహం లభించింది. మృతుడు తమ్ముడు సయ్యద్ ఆరీఫ్ ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*తిరుమలగిరి 11 ప్రభాతవార్త*



రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదన్న పిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మంగళవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ముఖ్యమంత్రి కెసిఆర్ 24 గంటల ఉచిత కరెంట్ అందిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఉచిత విద్యుత్ అవసరం లేదన్నట్లుగా మాట్లాడుతున్నారని రేవంత్‌రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దూపటి అంజలి, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి తెడ్డు భాస్కర్, యాకుబ్‌నాయక్, దూపటి రవిందర్, నరోత్తంరెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, సరిత, ప్రియలత, శ్రీలత, షకీల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 24 గంటల కరెంట్ వద్దనడం రేవంత్‌రెడ్డి అజ్ఞానానికి నిదర్శనం

*మోత్కూరు 11 ప్రభాతవార్త*



కార్పోరేట్‌లకు బ్యాంకు లోన్లను మాఫీ చేస్తునటువంటి మోడీ గవర్నమెంట్‌ను ఒక మాట అనని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న కెసిఆర్‌ను తప్పు పట్టడం అసలు కరెంటే ఉచితం అవసరం లేదనడం 24 గంటలు వద్దు అనడం, 3 గంటలు సరిపోతుందని అనడం రేవంత్‌రెడ్డి అవివేకానికి నిదర్శనమని మోత్కూరు మున్సిపాల్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రైతు సమాజం పట్ల అతనికి ఉన్న వైఖరి బట్టబయలైందని అన్నారు. ఆర్‌టిఐ చట్టాన్ని అడ్డం పెట్టుకొని సంపాదించే, భూ కబ్జాలు చేసే రేవంత్‌రెడ్డి రైతుల గురించి కాని వ్యవసాయం గురించి కాని కొంచెం కూడా అవగాహన లేదన్నారు. పైసల మీద, కులం మీద యావ తప్ప ప్రజల మీద ఎటువంటి ధ్యాస లేదని ఆయన ఎద్దేవ చేశారు.

# నడిగూడెంలో కొమర్రాజు శత వర్ధంతి సభ

నడిగూడెం, జూలై 11 ప్రభాతవార్త

తెలుగు జాతి వైతాళికుడు కొమర్రాజు వెంకట లక్ష్మణరావు శత వర్ధంతి సభ ఈ నెల 13న దక్కన్ ఆరి ్ౖట్స అండ్ కల్చరల్ ఇనిస్టిట్యూట్ రాజా నాయిని వెంకటరంగారావు(డాక్రి) భవనం నందు నిర్వహిస్తున్నట్లు సాహితీ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు కె. జితేంద్రబాబు తెలిపారు. పరిశోధనే ప్రాణంగా భాషా చరిత్ర, సాహిత్యాలను మదించి సజాతీయ, విజాతీయ, భాషా సాహిత్యాల లోతును చూసి సాదృశ్య వైదృశ్యాలను సమ్యక్ దృష్టితో తెలుగు జాతికి అందించిన తెలుగు వారిని ఆధునిక యుగం వైపు నడించిన మహనీయుడు కొమర్రాజు వెంకటలక్ష్మణరావు శత వర్ధంతి సభ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 1922లో తెలుగు భాషా తత్వం అనే ప్రామాణిక గ్రంధాన్ని తెలుగు జాతికి అందజేశారన్నారు. సుమారు ఐదు దశాబ్దాల జీవితాన్ని సార్ధకం చేసుకుని తెలుగు సమాజంపై చెరిగిపోని ముద్ర వేసిన మహనీయుడు కొమర్రాజు వెంకట లక్ష్మణ్‌రావు అన్నారు. జూలై 13కు ఆయన మరణించి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా 100వ సంస్మరణ సభను డాక్రి భవనంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర మంత్రులు నిరంజన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, ప్రముఖ కవి గోరేటి వెంకన్న, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర ్మన్ జూలూరి గౌరీశంకర్, సినీ నటులు తనికెళ్ల భరణి, చరిత్ర పరిశోధకులు, భాషావేత్తలు, సాహితీవేత్తలు హాజరవుతున్నందున ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్, జూలై 11 ప్రభాతవార్త

కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామి వారికి ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. కాగా ఆలయంలో అన్న దానం ప్రారంభించి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరపయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు ఒరుగంటి స్వర్ణ లత జ్ఞాపకార్థం భర్త ఒరుగంటి కృష్ణమూర్తి, రామకృష్ణ చారి జ్ఞాపకార్థం సంధ్యారాణి, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి,



వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెది ్ద శేషు, ఒరుగంటి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ డిపో నుండి అరుణాచలంకు ప్రత్యేక బస్సులు

కోదాడ రూరల్, జూలై 11 ప్రభాతవార్త

తమిళనాడులోని అరుణాచలేశ్వరుని గిరి ప్రదర్శన చేయాలనుకునే భక్తుల సౌకర్యార్థం ప్రతి పౌర్ణమికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని టిఎస్ఆర్‌టిఇసి నిర్ణయించింది. గురుపౌర్ణమి సందర్భంగా ఈ నెల 3న గిరి ప్రదర్శనకు తొలిసారిగా నడిపిన సూపర్ లగ్జరీ బస్సులకు భక్తుల నుండి మంచి స్పందన రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ప్రతి నెలలోని పౌర్ణమికి రద్దీని బట్టి హైద్రాబాద్‌తో సహా అన్ని జిల్లా కేంద్రాల నుండి ప్రత్యేక సరీ ్వసలను నడిపేలా ఏర్పాట్లు చేసింది. ప్రతి పౌర్ణమికి 10 రోజుల ముందుగా ఆన్‌లైన్‌లో అరుణాచల గిరి ప్రదర్శన బస్సు టిక్కెట్లు భక్తులకు అందుబాటులో ఉంటాయని డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. హైద్రాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల నుండి ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయి. ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘే ్నశ్వరుని దర్శనానంతరం అరుణాచలానికి చేరుకుంటాయని, గిరి ప్రదర్శన పూర్తి అయిన తరువాత అదే రోజు సాయంత్రం వెల్లూరులోని గోల్డెన్ టెంపుల్ కు వెళ్తా యన్నారు. అక్కడ దర్శనానంతరం తిరుగు పయనమవుతాయన్నారు.

## ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి, జూలై 11 ప్రభాతవార్త

ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని జిలా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర కళ్యాణ్ చక్రవర్తి పేర్కొ న్నారు. మంగళవారం మండల పరిధిలోని త్రిపురవరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. గతంలో 57 పరీక్షలు మాత్రమే నిర్వహించే వారని ప్రస్తుతం ఇట్టి పరీక్షలకు 134కు పెంచి న్రట్లు తెలిపారు. క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్న వారు ప్రతి ఒక్కరు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. నోరు, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు మహిళల్లో అత్యంత ప్రమాదకరమన్నారు. ప్రత్యేక పరీక్షల కొరకు అవసరమైన వారిని వాహనంలో సూర్యాపేటకు పంపిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న, రాగమౌనిక, కళావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధ, శ్రీదేవి, మంగ, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, శైలజ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

అనంతగిరి, జూలై 11 ప్రభాతవార్త



ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల పరిధిలోని త్రిపురవరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. చిన్న కుటుంబం చింతలేని కుటుంబ మన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న జనాభాతో వనరులు తగ్గుతున్నా యన్నారు. బిడ్డ బిడ్డకు మధ్యలో ఎడం ఉండేటట్లుగా చూసుకోవాలని, తాత్కాలిక పద్ధతులు ఉపయోగించి జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమాజంలో జనాభా నియంత్రణకు ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ రాగమౌనిక, రత్నమేరీ, కళావతి, విజయకుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధా, మంగ, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

అనంతగిరి, జూలై 11 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల కేంద్రమైన అనంతగిరిలో కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయితీ కార్మికులు పారిశుద ్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత ్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.







## రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి

కోదాడ రూరల్, జూలై 11 ప్రభాతవార్త



రైతులకు మూడు గంటలు విద్యుత్ ఇస్తే సరిపోతుందని అమెరికాలో జరుగుతున్న తానా సభలో రేవంత్‌రెడి చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ పార్టీ పట్ ్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో వ్యవసాయాన్ని పండుగలా మార్చాడాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల విషం కక్కుతుందన్నారు. రేవంత్‌రెడ్డి వెంటనే భేషరతుగా తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలన్నిరు. రైతుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణలో ముచ్చటగా మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, కౌన్సిలర్లు కోట మధు, కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్, గుండెల సూర్యనారాయణ యాదవ్, ఖాజా, మొహినుద్దీన్, చింతల నాగేశ్వరరావు, రహీం, సంపెట ఉపేందర్, పోటు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని పూజించే పండుగ శీత్లా పండుగ

కోదాడ రూరల్, జూలై 11 ప్రభాతవార్త



పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో జరిగిన గిరిజన లంబాల ఆరాధ్య దైవం శీత్లా భవాని అమ్మవార్ల సీత్లా పండుగకు ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీత్లా భవాని పండుగ అని, అందరూ ఈ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి భక్తిశ్రద్ధలతో శీత్లా భవాని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కైలా స్వామినాయక్, ఆర్‌పి దుర్గ, భూక్యా కోట్యానాయక్, బాబూరావు, చంద్రశేఖర్, బర్మావత్ రాజునాయక్, మాలోతు కవిత, బర్మావత్ సోనియా, గుగులోతు హతీరాం తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలి

మునగాల, జూలై 11 ప్రభాతవార్త

2004 నుండి నియామకం కాబడిన ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలవుతున్న సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్దరించుటకు ఈ నెల 16 నుండి జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నుండి మొదలై తెలంగాణ అన్ని జిల్లాల్లో జరిగే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర 18న సాయంత్రం సూర్యాపేట జిల్లా కోదాడలోకి అడుగుపెడుతున్నందున సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైవి సత్యనారాయణరెడ్డి, విరూపాక్ష, సత్యనారాయణ, అశోక్, జానకిరాములు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

నడిగూడెం, జూలై 11 ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల కేంద్రమైన నడిగూడెంలో కార్మికులు అంబేద్కర్‌విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడుతూ పారిశుద్ద్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, గ్రామపంచాయితీ వర్కర్లు చిమట నాగరాజు, శ్రీకాంత్, వెంకన్న, నాగభూషణం, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల రహిత సమాజానికై కృషి చేయాలి

నడిగూడెం, జూలై 11 ప్రభాతవార్త



ఈ నెల 20న నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తున్నందున నులి పురుగుల రహిత సమాజానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళా ్యణ్ చక్రవర్తి, డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. నులి పురుగులు చిన్నారులకు కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు కలగజేస్తాయన్నారు. ప్రతి ఒక్కరు చేతుల పరిశుభ్రత పాటించాలని, ఆహార పదార్థాలపై మూతలు పెట్టాలని, కూరగాయలు శుభ్రపర్చిన తరువాతే వాడాలని పేర్కొన్నారు. ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు బాలలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాగమౌనిక, హత్యానాయక్, హరినాథ్, కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మంజుల, మహేష్, రాధ తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

అనంతగిరి, జూలై 11 ప్రభాతవార్త



బివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్రా సుధారాణి పుల్లారెడ్డి సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు పాలవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్స రాల నుంవడి పేద ప్రజలకు అండగా వివిధ రంగాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలను అందిస్తున్నప్పటికీ వాటిని గురించి సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేయలేదన్నారు. ప్రస్తుతం విద్యా, వైద్య రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టామని వారు తెలిపారు. ఫౌండేషన కారకులు బుర్రా వెంకటరెడ్డి ప్రేరణతోనే కుటుంబ సభ్యులు ఆలోచనతో పుట్టిన సేవా సంస్థనే బివిఆర్ ఫౌండేషన్ అని, ఆయన ఆశయాలను, ఆలోచలను ఫౌండేషన్ ద్వారా వాటి అమలు జరిగేటట్లు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామనా ్నరు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బుర్రా రాఘవరెడ్డి, నరసింహారెడ్డి, గోవిందరెడ్డి, బస్విరెడ్డి, ప్రమోద్‌రెడి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి

మునగాల, జూలై 11 ప్రభాతవార్త

మద్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు టోకెన్ సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మద్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు చెరుకు ఏకలక్ష్మి మాట్లాడుతూ మదా ్యహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలన్నారు. కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవితాన్ని గడుపుతున్నారన్నారు. వచ్చే అరొకర వేతనాలు కూడా నెలవారీగా రాకపోవంతో సమస్య మరింత జఠిలమైందన్నారు. మద్యాహ్న భోజన కార్మికులకు 2022 బడ్జెట్ సమావేశాల సందర్భంగా రూ. 2 వేలు వేతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించినప్పటి నుండి ఏరి యర్స్‌తో సహా జీవో 8 ప్రకారం చెల్లించాలన్నారు. సమస్యలు పరిష్కరించక పోతే 12న పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



సిఐటియు జిల్లా కమిటీ నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, నాయకులు మంగమ్మ, ధనలక్ష్మి, మణెమ్మ, సరోజన, స్వప్న, అరుణ, నాగమ్మ, లింగమ్మ, చంద్రమ్మ, సైదమ్మ, ధనమ్మ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆశా కార్యకర్తల ఎంపిక

నడిగూడెం, జూలై 11 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త అన్నపూర్ణకు ఉత్తమ అశా వర్కర్ అవార్డు లభించింది. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హర్షవర్ధన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. తాను చేసిన సేవలకు ఫలితంగా అవార్డు వరించిందన్నారు. ఈ సంద ర్భంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అన్నపూర్ణను అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని జలాభిషేకం

నడిగూడెం, జూలై 11 ప్రభాతవార్త



మండలంలోని బృందావనపురం ఆంజనేయస్వామి దేవాలయంలో వర్షాలు కురవాలని మంగళవారం జలాభిషేకం నిర్వహించారు. మృగశిర కార్తె ప్రవేశించి నెల రోజులు గడిచినా వర్షాలు కురవకపోవడంతో వ్యవసాయ పనులు వెనుకబడి పోవడం, తాగు నీటి సమస్య ఏర్పడడంతో జలాభిషేకాలు చేపట్టారు. ఆలయ అర్చకులు సాయికృష్ణమాచార్యులు అభిషేకాలను ఎంతో నిష్టతో చేపట్టారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని వరుణ దేవుడు కరుణించాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

మునగాల, జూలై 11 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల కేంద్రమైన మునగాలలో కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మండల సిఐటియు నాయకులు మాట్లాడుతూ పారిశుద్ద్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వర్కర్లు పాల్గొన్నారు.



## పోరాటాల ఫలితమే పోడు భూములకు హక్కు పత్రాలుః నాగిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త, జూలై 11ః



హాలియాలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పోడు పట్టాలు తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ గిరిజన సంఘం, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు పోరాట ఫలితమే అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్‌లు అన్నారు. మంగళవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత దశాబ్ధి కాలంగా అనేక పోడు ప్రాంతాల్లో సంఘం నాయకులు వారి సమస్యలు తెలుసుకొని ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వం పోరాటం నిర్వహించారన్నారు. పోరాట ఫలితంలో అనేక మంది గిరిజన రైతులపై, రైతు సంఘాల నాయకులపై అక్రమంగా కేసులు బనాయించారని వాటిని ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సాగు చేసుకుంటున్న ప్రతి పేద గిరిజన రైతులకు హక్కు పత్రాలు అందించేంత వరకు సంఘం పోరాటం నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర శంకర్‌నాయక్, జటావత్ రవినాయక్, సముద్రాల కృష్ణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నుల పంపిణీ

హాలియా, ప్రభాతవార్త, జూలై 11ః



పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకార్‌రావు పుట్టిన రోజు సందర్భంగా పీఆర్‌టీయు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు నెమలి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షులు మందా సైదులురావుగౌతమ్ సహాకారంతో అనుముల మండలం పంగవానికుంట తండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు, స్కేళ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం రవి, మంచికంటి మధు, నాయకులు తీగల మల్లీఖార్జున్, యర్రమాద అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

హాలియా, ప్రభాతవార్త, జూలై 11:

రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెషన పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా హాలియాలో సాగర్ ఎమ్మెల్యే నోము భగతన నాయకత్వంలో మంగళవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి రైతు వ్యరేకి అని, ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని ర ద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచరణ కాంగ్రెస్ పార్టీదేనన్నారు. గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రైతాంగం ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలన్నారు. కార్యక్రమంలో లో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందరనాయక్, జెడ్పీ చైర్మన్ ఇరిగి పెద్దులు, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీడీ రాజ్‌కుమార్, జిల్లా డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎంపీపీ బొల్లం జయమ్మ, జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, గుంటుక వెంకటరెడ్డి, జయరాంనాయక్, కర్ణ నబ్రహ్మారెడ్డి, బాబురావునాయక్, జటావత్ రవినాయక్, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, బహునూతల నరేందర్, కూరాకుల వెంకటేశ్వర్లు, ,చెరుపల్లి ముత్యాలు, కామెర్ల జానయ్య, యడవల్లి మహేందర్‌రెడ్డి, దూళిపాల రామ చంద్రయ్య, గజ్జల లింగారెడ్డి, పెద్దిరాజు, బిక్ష్యానాయక్, మార్కెట్ డైరెక్టర్లు , మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిసి రాజకీయ ప్లీనరి సభను విజయవంతం చేయండి

నకిరేకల్, జూలై 11 ప్రభాతవార్త :

ఈనెల 15న హైదరాబాద్‌లో జరిగే బిసి రాజకీయ ప్లీనరి సభను విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అర్రూరి వెంకటేశ్వర్లు, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి సకినాల రవి కోరారు. నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో మంగళవారం ప్లీనరి సభను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడ పోస్టర్‌లను వారు విడుదల చేసి మాట్లాడారు. బిసిలు సంఘటితమై హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం అధ్యక్షులు గోగికార్ పరమేష్, ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు నక్క రాంభనేష్, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుగుడు రవి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలుకూరి లక్ష్మీనర్సయ్య, బుచ్చిరాములు, కొండ వెంకన్న, మేడిపల్లి సదులు, పగిల్ల వెంకన్న, దొమ్మాటి సైదులు, దీకొండ ప్రకాశ్, మునగంట రాంబ్రహ్మాచారి, శ్రీరామోజు వెంకన్నచారి, గుంటోజు శ్రీనివాసచారి, శ్రీశైలం, అబ్దుల్ మజీద్, గోలి పద్మ, కొండ అంజమ్మ, సత్యనారాయణ, అయోధ్య తదితరులు ఉన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను అమలు చేయాలి

ఫోటో టిఎంజి 03 సమ్మెకు మద్దతు తెలిపిన కందుకూరి సోమన్న


తిరుమలగిరి 11 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం ముందు 6వ రోజు సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతూ మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులతో ఏండ్ల తరబడి వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం వెంటనే కనీస వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని స్వీపర్లకు రూ.15 వేలు, పంప్ ఆపరేటర్లకు, ఎలక్ట్రిషన్ వర్కర్, డ్రైవర్స్, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19500 వరకు పెంచాలని చనిపోయిన వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని జీవో నెంబర్ 51ను సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని సిబ్బందికి పిఎఫ్, ఓఎస్‌ఐ ప్రమాద భీమా గ్రాండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి ఆహార భద్రత కల్పించకుండా అర్ధాకలితో వెట్టి చేయించుకోవడం ప్రభుత్వ పక్షపాత నిర్లక్ష్య వైఖరికి కారణమని తెలిపారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికులు కడు పేదరికంతో ఉన్న దళిత, గిరిజన, బిసి వర్గానికి చెందిన వారేనని తమ ఆరోగ్యాలు లెక్క చేయకుండా ప్రాణాలు పణంగా పెట్టుకోని ప్రజలందరికి సేవ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు జిల్లా కమిటీ సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను, దూపటి బక్కయ్య, శ్యామల నాగయ్య, ఏపూరి మహేష్, శోభ, వేముల నాగయ్య, రాజు, ఏసు, నెహ్రూనాయక్, సోమన్న, మోహన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీత్లా పండుగ

చిలుకూరు, జూన్ 11 ప్రభాతవార్త ;



మండలంలోని సీత్లాతండ గ్రామంలో సీత్లాపండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పశువులు బాగుండాలని ప్రజలందరూ క్షేమంగా ఉండాలని గిరిజన బంజారాలు ప్రతి ఏటా నిర్వహించుకునే సాంప్రదాయ పండుగను బంధువుల సందడితో జరుపుకున్నారు. డిజే సౌండతో మహిళల ఆటపాటలతోగ్రామంలో సందడి చేశారు. గిరిజనులు ఆరాదించే దేవతలను పూజించి కోరిన కొర్కెలు తీర్చాలని మొక్కులు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ మంగమ్మ సైదులు, ఉపసర్పంచ్ తెజావత్ శంఖర్ నాయక్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నూతనకల్ 11 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తుంటే దానికి విరుద్ధంగా విదేశాల్లో తిరుగుతూ ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులను హేళన చేస్తూ మాట్లాడిన దురంహకారానికి నిరసనగా మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి రహదారిపై మంగళవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రైతుల గురించి అనాలోచితంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డిని తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి సాయిలుగౌడ్, ప్రశాంత్‌రెడ్డి, వెంకన్న, విజయ్, యాదగిరి, లింగమల్లయ్య, నరేష్, మహేష్, ప్రవీణ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ వార్త

## శ్రీరాములు మృతికి సంతాపం

నకిరేకల్, జూలై 11 ప్రభాతవార్త :



నకిరేకల్‌కు చెందిన కోడిమల శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహాన్ని మంగళవారం కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు యూసుఫ్, చనగోని రాజశేఖర్, నర్సింగ్ మహేష్, వంటెపాక సతీష్, దైద సురేష్, మహేష్, మధు, సతీష్, ప్రభు, వెంకటేష్ ఉన్నారు.

## గ్రామపంచాయతి కార్మికుల వేతనాలు పెంచాలి: కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్

నకిరేకల్, జూలై 11 ప్రభాతవార్త :



గ్రామపంచాయతి కార్మికుల వేతనాలు పెంచి వారిని పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెకు మంగళవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయతి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్‌లు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. అనంతరం గ్రామపంచాయతి కార్మికులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, ఆయకులు దుబ్బాక యాదగిరిరెడ్డి, బ్రహ్మదేవర రమేష్, వంగూరి నర్సింహ్మా, తడును సైదులు, వాడపల్లి శ్రీనివాస్, అబ్దుల్ మజీద్, ధనమ్మ, చనగోని రాజశేఖర్, నర్సిగ్ మహేష్, చెరుపల్లి సైదులు, కందికంటి బాస్కర్, పశుపతి, గాదె చంద్రయ్య, రామచంద్రయ్య, వెంకటేష్, శ్రవణ్, మహేష్, హరి, జాని తదితరులు ఉన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం

కేతేపల్లి, జూలై 11, ప్రభాతవార్త:



రైతులకు 24 గంటల కరెంట్ ఎందుకు 3 గంటల కరెంట్ సరిపోదా అని చేసిన వాఖ్యలపై కాంగ్రె బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కెటిఆర్ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపు మేరకు కేతేపల్లి మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల ప్రదీప్, నకిరేకల్ పట్టణ బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

నార్కట్‌పల్లి, జూలై 11 (ప్రభాతవార్త)

మండలంలోని అన్ని గ్రామాలలో హరితహారం టార్గెట్‌ను పూర్తిచేసి పచ్చదనాన్ని పెంచాలని, అందుకు సంబంధించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సమావేశంలో హరితహారం కార్యక్రమం, మండలంలో జరుగుతున్న పనితీరు, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణము, గ్రామ పంచాయితీ సిబ్బంది సమ్మె, నర్సరలలో మొక్కల వివరాలు మొదలు అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు.గ్రామాలలో ఎక్కడా కూడా పారిశుద్ధ్యం లోపించకుండా ప్రత్యేక సిబ్బందితో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా అన్ని గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామం కింద సోక్ పిట్స్ నిర్మాణాలు చేపట్టాలని కోరారు.పంచాయితీ కార్యదర్శులు అందుబాటులో ఉండి హరిత హారం పనులను పూర్తి చేయాలని, ఇంటింటికి ఆరు మొక్కలను హోం స్టేట్ ప్లాంట్స్ డిస్ట్రిబ్యుషన్ పూర్తి చేసి హరితహారం కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని సూచించారు.కార్యక్రమంలో డిఆర్‌డిఏ నల్లగొండ క్లస్టర్ ఏపిడి ఉపేందర్ రెడ్డి, ఎంపిడిఓ యాదగిరి గౌడ్, ఎంపిఓ సత్యనారాయణ, ఏపిఓ ఇంచార్జ్ శ్రీరాంబాబు, పంచాయితీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# రేలకాయ కూతలు మానుకో

నార్కట్‌పల్లి, జూలై 11 (ప్రభాతవార్త)

రైతులకు ఉచిత కరెంటు ఇవ్వద్దు మూడు గంటల విద్యుత్ చాలు అంటున్న రేవంత్ రెడ్డి రేలకాయ కూతలు మానుకోవాలని నార్కట్‌పల్లి మండల బిఆర్ఎస్ రైతు విభాగం అధ్యక్షుడు బత్తిని రమేష్ గౌడ్ అన్నారు. అమెరికాలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండిస్తూ వరిసాగులో నేడు తెలంగాణ రాష్ట్రము దేశములోనే ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారు కాబట్టి రైతులు అధిక సాగు చేస్తూ అధిక ఆదాయం పొందు తున్నారని అన్నారు. మండలంలోని చిన్న గ్రామమైన చిప్పలపల్లిలో నాట్లు వేయడానికి బీహార్ రాష్ట్రం నుండి 25 మంది కూలీలు, పశ్చిమబెంగాల్ నుండి 20 మంది, హుజూర్‌నగర్ నుండి 30, ఆంధ్ర నుండి 40 మంది కూలీలు వలస వచ్చి పల్లెటూరిలో బతుకుతెరువు కోసం వచ్చారంటే ఇక్కడ వ్యవసాయం ఏ రీతిలో అభివృద్ధి చెందిందో తెలుసుకోవాలని, 24 గంటల విద్యుత్ వల్లనే ఇది సాధ్యమయ్యిందని అన్నారు.ఒక్కసారి తెలంగాణలోని గ్రామాలను తిరిగి చూసి ఆ తరువాత మాట్లాడాలని , వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రైతులు సరైన సమాధానం చెబుతారని ఆయన అన్నారు.



# సందీప్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉషయ్య

నార్కట్‌పల్లి, జూలై 11 (ప్రభాతవార్త)



మండలంలోని బాకి గూడెం గ్రామానికి చెందిన వంగాల సందీప్ ఇటీవలి పాము కాటుకు గురై మృతి చెందడంపట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య సంతాపం వ్యక్తం చేశారు.మంగళవారం సందీప్ దశదినకర్మ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు శ్రీపతి గణేష్ ద్వారా వారి కుటుంబానికి తమవంతు సహాయంగా రూ.5000/- పంపించి వారికి ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడు తొగరవెల్లి నాగరాజు, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ పులిజాల చింటూ, యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వెంకన్న, సాయి, నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పరీక్షలు వాయిదా

నార్కట్‌పల్లి, జూలై 11 (ప్రభాతవార్త)

విద్యార్థి సంఘాలు బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం నిర్వహించవలసిన పలు పరీక్షలు వాయిదా పడ్డాయి.ఐపిసి, ఐఎంబిఏ బీటెక్, లా పరీక్షలు, డిగ్రీ ప్రాక్టికల్స్ సైతం వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాఃమిరియాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.13వ తేదీనుండి జరుగవలసిన పరీక్షలు యథాతథంగా కొనసాగుతాయని తదుపరి పరీక్షల షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామని ఆయన తెలిపారు.

## రైతుభీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నార్కట్‌పల్లి, జూలై 11 (ప్రభాతవార్త)

18.06.2023 వతేది వరకు పట్టాదారు పాసుపుస్తకాలను పొంది ఇప్పటివరకు రైతు భీమా పథకానికి దరఖాస్తు చేసుకోని పట్టాదారులు వెంటనే ఆ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.18 నుండి 59 సంవత్సరాల వయసును కలిగినవారు పట్టాదారు పాస్‌బుక్కు , ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు నకళ్ళకు రైతు భీమా ఫారం జత చేసి ఏఈఓకు స్వయంగా అందజేయాలని, అదే విధంగా ఇదివరకు దరఖాస్తు చేసుకున్న వారు ఎటువంటి మార్పులు చేర్పులు చేయాలన్నా క్లస్టర్ ఏఈఓ ను సంప్రదించాలని తెలిపారు.

## ప్రైవేటు సిబ్బందిని అడ్డుకున్న కార్మికులు

నార్కట్‌పల్లి, జూలై 11 (ప్రభాతవార్త)



గ్రామ పంచాయితీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె కారణంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో నార్కట్‌పల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయించడానికి ప్రభుత్వ అధికారులు ఎంపిఓ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి ఎండి సుభానుద్దీన్‌లు చొరవ తీసుకుని 10 మంది ప్రైవేటు వ్యక్తులతో పనులు చేయిస్తుండగా గ్రామ పంచాయితీ కార్మికులు వారిని అడ్డుకుని పనులు జరుగకుండా చేశారు.ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లపై స్పందించి అనుకూలమైన ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరినీ పనులు చేయనివ్వమని వారు అన్నారు.

## శారదాంబ మృతి పట్ల సంతాపం తెలిపిన ఉషయ్య

నార్కట్‌పల్లి, జూలై 11 (ప్రభాతవార్త)



నార్కట్‌పల్లి సీనియర్ జర్నలిస్టు దేవరశెట్టి నారాయణ ,రాజేందర్‌ల మాతృమూర్తి శారదాంబ అనారోగ్యంతో అకాల మరణం చెందగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మంగళవారం ఆమె పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారికి మనోధైర్యాన్ని కలిగించారు.నివాళులు అర్పించిన వారిలో పార్టీ నాయకులు, ఐతరాజు యాదయ్య, వడ్డెగోని నర్సింహ్మా, పట్టణ శాఖ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, శ్రీపతి గణేష్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఐతరాజు వెంకన్న, నడింపల్లి వెంకన్న,స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో మరో ఇద్దరు ప్రపంచాన్ని చూడగలరు

నార్కట్‌పల్లి, జూలై 11 (ప్రభాతవార్త)





అన్ని దానములకన్నా అవయవ దానం ఎంతో మహోన్నతమైనదని, అందులో నేత్రదానం వల్ల మరో ఇద్దరు ప్రపంచాన్ని చూడగలరు కాబట్టి ప్రతీ ఒక్కరూ మృతి చెందిన తమ ఆప్తుల నేత్రాలను దానం చేసి మరొకరికి చూపు కలిగేలా చేయాలని ఖమ్మం నేత్రనిధి నిర్వాహకులు అన్నారు. నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన దేవరశెట్టి నారాయణ, రాజేందర్‌ల మాతృమూర్తి దేవర శెట్టి శారదాంబ అనారోగ్యంతో అకాల మరణం చెందగా సోమవారం ఆమె కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు.మరొకరికి దృష్టి దానం చేసేనేత్రదానం శ్రేష్ఠదానం చేసిన శారదాంబ ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు ఆకాంక్షించారు.

## ఆరవ రోజుకు చేరిన పంచాయితీ సిబ్బంది సమ్మె

నార్కట్‌పల్లి, జూలై 11 (ప్రభాతవార్త)




గ్రామపంచాయితీ సిబ్బంది తమ డిమాండ్లను తీర్చాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె ఆరవ రోజుకు చేరింది.ప్రభుత్వ వైఖరిపట్ల తమ నిరసనను తెలుపుతూ నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని దీక్షా శిబిరంలో వారికి మద్దతు తెలిపారు మధ్యాహ్న భోజన సంఘం అధ్యక్షురాలు కొప్పు అండాలు పాల్గొని మాట్లాడారు. వారి న్యాయవరమైన డిమాండ్లను వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు.

## శారదాంబకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జూలై 11 (ప్రభాతవార్త)

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు దేవరశెట్టి నారాయణ మాతృమూర్తి దేవరశెట్టి శారదాంబ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డిలు మంగళవారం ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.నివాళులు అర్పించిన వారిలో మాజీ జడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, చెర్వుగట్టు సర్పంచ్ మల్ల బాలకృష్ణ,స్థానిక నాయకులు పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాసులు, దుబ్బాక శ్రీధర్, జనిగె నాగరాజు, బెల్లి వెంకన్న, రంగ సీతయ్య , మీలా సోమయ్య, రంగ శేఖర్, స్థానికులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు : ఎమ్మెల్యే శానంపూడి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 11 ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయమందు గరిడేపల్లి మండలం తాళ్లమల్కాపురం నుండి మత్స్యశాఖ సంఘం నుండి 10 కుటుంబాలు వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే శానంపూడి సైది రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలతో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నీలి విప్లవంతో దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందని, తెలంగాణ మత్స్యసంపద వివిధ రాష్ట్రాలకు ఎగుమతులు చేయడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వివిధ కుల వృత్తులను ప్రోత్సహిస్తు వెనుకబడిన వర్గాలను ఆదుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిదులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని పచ్చని సుందనవనంలా తీర్చిదిద్దాలి - జిల్లా కలెక్టర్

**రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలి**

సూర్యాపేట,జూలై 11, ప్రభాతవార్త : సూర్యాపేట పట్టణాన్ని పచ్చని సుందనవనంగా తీర్చిద్దేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా పచ్చదనం ఉట్టిపడేలా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆయన అన్నారు. ఈనెల 24న ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా మంగళవారం టేకుమట్ల నుండి దూరాజ్ పల్లి వరకు నేషనల్ హైవే 65 కు ఇరువక్కల గల మొక్కలను డిఆర్డీఏ పిడి కిరణ్ కుమార్, డీఎఫ్ఓ సతీష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. జాతీయ రహదారిపై పచ్చగా కనిపించేలా మొక్కలు నాటాలని, జాతీయ రహదారి పక్కన నాటిన మొక్కలు ఎదుగుదల లేనిచోట కొత్త మొక్కలు నాటాలని సూచించారు. జనగాం క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద పూల మొక్కలను నాటి సుందరీకరణ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం సూర్యాపేట పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పరిశీలించారు. మార్కెట్ పరిసరాలను శుభ్రపరచాలని, వారం రోజులలో మొక్కలు నాటి సమీకృతా మార్కెట్ సిద్ధంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డికి ఆదేశించారు.ఈ కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, హార్టికల్చర్ అధికారి శ్రీధర్, డిప్యూటీ డిఆర్డిఏ పెంటయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఓటర్లకు బ్యాలెట్ యూనిట్, వివి ప్యాడ్, కంట్రోల్ యూనిట్లపై అవగాహన

సూర్యాపేట,జూలై 11, ప్రభాతవార్త : జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలలోని అన్ని గ్రామాలలో ఓటర్లకు బ్యాలెట్ యూనిట్, వివి ప్యాడ్, కంట్రోల్ యూనిట్లపై ఈరోజు నుండి అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ వద్ద ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొబైల్ వాహనాలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటింగ్ యంత్రాలపై ఓటర్లకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలోని ఆర్. ఓ కార్యాలయాలలో లేదా తహసీల్దార్ కార్యాలయాలతో పాటు కలెక్టర్ కార్యాలయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రదర్శన కేంద్రాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. అలాగే నాలుగు నియోజకవర్గాలలోని అన్ని గ్రామాలలో మొబైల్ వ్యాన్ ల ద్వారా రోజు రెండు గ్రామాల చెప్పున ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ప్రతి నియోజకవర్గానికి నాలుగు మొబైల్ వాహనాల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ రోజు ఏ విధంగా ఓటు వేయాలో అనే అంశంపై మాక్ పోలింగ్ నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఓటర్లు ఇట్టి కేంద్రాల ద్వారా అవగాహన పెంచు కోవాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఓటర్లకు అవగాహన కల్పించి మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. నియోజకవర్గాల వారీగా కేటాయించిన వాహనాలలో మాత్రమే ఓటింగ్ యంత్రాలను తీసుకుని వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్ఛార్జి డిఆర్ఓ రాజేంద్రకుమార్, తాసిల్దార్ ఎంకన్న, ఆర్ ఐ శ్రీధర్, ఏ ఆర్ ఐ రవికుమార్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో కొమర్రాజు శత వర్ధంతి సభ

నడిగూడెం, జూలై 11 ప్రభాతవార్త : తెలుగు జాతి వైతాళికుడు కొమర్రాజు వెంకట లక్ష్మణరావు శత వర్ధంతి సభ ఈ నెల 13న దక్కన్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ ఇనిస్టిట్యూట్ రాజా నాయిని వెంకటరంగారావు(డాక్టి) భవనం నందు నిర్వహిస్తున్నట్లు సాహితీ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు కె. జితేంద్రబాబు తెలిపారు. పరిశోధనే ప్రాణంగా భాషా చరిత్ర, సాహిత్యాలను మదించి సజాతీయ, విజాతీయ, భాషా సాహిత్యాల లోతును చూసి సాదృశ్య వైదృశ్యాలను సమ్యక్ దృష్టితో తెలుగు జాతికి అందించిన తెలుగు వారిని ఆధునిక యుగం వైపు నడించిన మహనీయుడు కొమర్రాజు వెంకటలక్ష్మణరావు శత వర్ధంతి సభ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 1922లో తెలుగు భాషా తత్వం అనే ప్రామాణిక గ్రంధాన్ని తెలుగు జాతికి అందజేశారన్నారు. సుమారు ఐదు దశాబ్దాల జీవితాన్ని సార్థకం చేసుకుని తెలుగు సమాజంపై చెరిగిపోని ముద్ర వేసిన మహనీయుడు కొమర్రాజు వెంకట లక్ష్మణరావు అన్నారు. జూలై 13కు ఆయన మరణించి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా 100వ సంస్మరణ సభను డాక్టి భవనంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర మంత్రులు నిరంజన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, ప్రముఖ కవి గోరేటి వెంకన్న, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, సినీ నటులు తనికెళ్ల భరణి, చరిత్ర పరిశోధకులు, భాషావేత్తలు, సాహితీవేత్తలు హాజరవుతున్నందున ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు సూర్యాపేటలో జిల్లా స్థాయి యువ ఉత్సవం

**ప్రభాతవార్త, సూర్యాపేట**

ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా సంస్కృతి, సంప్రదాయాలు, మహనీయుల స్ఫూర్తిని తెలియజేసేందుకు విద్య, అనుబంధ రంగాల్లో యువత సృజనను వెలికితీసేందుకు ప్రతిభా పోటీలు నిర్వహించేందుకు గాను ఈ నెల 12న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ నిర్వహించనున్నారు. యువతలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ పోటీల్లో గెలుపొందిన యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో 2023-24 జిల్లా స్థాయి యువ ఉత్సవ్ నిర్వహిస్తున్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. అభివృద్ధి చెందిన భారతదేశం అనే అంశంపై పోటీలు నిర్వహించనున్నారు. జిల్లాకు చెందిన 15-29 ఏళ్లలోపు యువత పోటీల్లో పాల్గొనవచ్చు. సృజనాత్మక రచన, కవిత్వం, చిత్రలేఖనం, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, సాంస్కృతిక విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. సాంస్కృతిక విభాగపు పోటీల్లో విజేతలకు రూ.5 వేలు, రూ.2500, రూ.1250, ఉపన్యాస పోటీల్లో రూ. 5 వేలు, రూ.2 వేలు, రూ.1000, మిగిలిన విభాగాల్లో విజేతలకు రూ.1000, రూ.750, రూ.500 నగదుతో పాటు ధృవపత్రాలు అందజేయనున్నారు. నేడు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పోటీలు నిర్వహించనున్నారు. ఆసక్తి కలిగిన యువత నేరుగా వచ్చి పోటీల్లో పాల్గొనవచ్చు. ఎలాంటి ప్రవేశ రుసుము తీసుకోరు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత అధికారులు కోరుతున్నారు.

## యువజన నాయకులను సన్మానించిన మాజీ మంత్రి జానారెడ్డి



తిరుమలగిరి సాగర్, జూలై 11, ప్రభాతవార్త : ఇటీవల చేపట్టిన గిరిజన చైతన్య యాత్రలో కష్టపడ్డ యువన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుముల అంజి, యువజన నాయకులు బొమ్మసాయి, ముని, ఉప సర్పంచ్ నాయకులను మాజీ మంత్రి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మంగళవారం సన్మానించారు. అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిరంతరం కష్టపడి పని చేసిన వారికి తప్పని సరిగా సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల శేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు గడ్డం సాగర్‌రెడ్డి, మండల అధ్యక్షులు రమావత్ కృష్ణనాయక్, ఉపాధ్యక్షులు జటావత్ లాలునాయక్, పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, అనిల్ చౌహాన్ తదితరులు ఉన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం- ఎమ్మెల్యే నోముల భగత్



తిరుమలగిరి సాగర్, జూలై 11, ప్రభాతవార్త : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో నలుగురి పేరు మీద ఉన్న ఇనాం భూములను 72 మంది పేద దళిత కుటుంబాలకు ఓఆర్సీ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడంతో పాటు గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతం పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మార్కెట్ చైర్మన్ జువాజీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, తహసీల్దార్ పాండునాయక్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో లక్ష ఎకరాల్లో మెట్ట పంటకు అవకాశాలు జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు

**సూర్యాపేట,జూలై 11, ప్రభాతవార్త :**

జిల్లాలో లక్ష ఎకరాల్లో మెట్ట పంటలు వచ్చే అవకాశాలు ఉన్నందున అధికారులు వాటి రక్షణ కొరకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉన్న నేపద్యంలో నీటి లబ్ది తక్కువగా ఉన్న చెరువులు, కుంటలను కాళేశ్వరం, మూసి ప్రాజెక్టుల ద్వారా నింపేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మెట్ట పంటల పరిరక్షణ కొరకు అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ప్రాజెక్టుల నీటి లభ్యత వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఎస్ఈ శివధర్మ తేజ, డిఆర్ఓ రాజేంద్రకుమార్, ఈఈ భద్రు నాయక్, విజయ్ కుమార్, తహశీల్దార్ వెంకన్న, డిఈలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్దే రాష్ట ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే భగత్





**హాలియా, ప్రభాతవార్త. జూలై 11 :** గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా కేసీఅర్ ప్రభుత్వం పని చేస్తుందని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియా లక్ష్మి నర్సింహా గార్డెన్స్‌లో 1026 మంది గిరిజన రైతులకు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఅర్ గిరిజన పక్షపాతి అని, గత కాంగ్రెస్ పాలకులు గిరిజనులకు ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే ఉపయోగించుకున్నారు కానీ వారి అభివృద్ధికి పాటుపడలేదన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంచడంతో పాటు తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఅర్‌ది అన్నారు. రాష్టంలో 7 లక్షల 19వేల ఎకరాల అటవీ భూములను గిరిజనులకు పంచిన ఏకైక నాయకుడు సీఎం కేసీఅర్ అని, సాగర్ నియోజకవర్గంలో గిరిజనులకు జానా చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు విని మోసపోతే గోస పడుతారని, వ్యవసాయానిక ఉచిత విద్యుత్ దండగా అన్న రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీని రైతులు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు ప్రధాన సెంటర్ నుంచి గిరిపజనులతో స్థానిక లక్ష్మి నర్సింహాగార్డెన్స్ వరకు ఊరేగింపుగా వచ్చారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, అర్‌డీవో చెన్నయ్య, జెడ్‌పీ చైర్మన్ ఇరిగి పెద్దులు, జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీడీ రాజ్‌కుమార్, జిల్లా డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎంపీపీ బొల్లం జయమ్మ, జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, గుంటుక వెంకట్‌రెడ్డి, జయరాంనాయక్, కర్ణ నబ్రహ్మారెడ్డి, బాబురావునాయక్, జటావత్ రవినాయక్, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, బహునూతల నరేందర్, కూరాకుల వెంకటేశ్వర్లు, ,చెరుపల్లి ముత్యాలు, కామెర్ల జానయ్య, యడవల్లి మహేందర్‌రెడ్డి, దూళిపాల రామచంద్రయ్య, గజ్జల లింగారెడ్డి, పెద్దిరాజు, బిక్ష్యానాయక్, మార్కెట్ డైరెక్టర్లు , మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఇనాం భూముల పంపిణీ :** తిరుమలగిరి మండలంలో నలుగురు పేరు మీద ఉన్న ఇనాం భూములను ఎమ్మెల్యే నోముల భగత్ 72 మంది పేదలకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో పట్టాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద కుటుంబానపికి ప్రభుత్వ సక్షేమ పథకాలు అందుతున్నాయని, గత పాలకుల నిరలనక్ష్యం వలేల ఈప్రాంతం వెనుకబడిందని, తిరుమలగిరి ప్రాంతాన్ని మండల కేంద్రంగా చేసిన ఘనత కేసీఅర్‌ది అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, డీసీసీబీ విరిగినేని అంజయ్య, జవ్వాజి వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, ఎంఈఅర్‌వో పాండునాయక్, బీఅర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఎదురుచూపులు ఇంకెన్నాళ్ళు

-రైతులకు తప్పని బ్యాంకర్ల నోటీసులు

-పట్టించుకోని అధికార యంత్రాంగం -పరేషాన్‌లో అన్నదాతలు

**గుండాల, ప్రభాతవార్త :** రైతులకు లక్ష రూపాయల పంట రుణమాఫీ అంటూ సీఎం కేసిఆర్ హామీ ఇచ్చి నాలుగున్నర ఏండ్లు దాటుతున్న రైతుల దరికి మాత్రం రుణమాఫీ చేయడం లేదు. పట్టాదాసు పాస్ పుస్తకాలు పెట్టుకుని బ్యాంకర్లు ఒత్తిడి తెస్తున్నాయి. అనేకమంది రైతులకు బ్యాంకు అధికారులు లీగల్ నోటీసులు పంపుతున్నారు. సర్కారు మీద చేస్తుందనుకుని ఇన్నాళ్ళూ చెల్లించిన రైతులు ఆ నోటీసులు చూసి తీవ్ర గందరగోళానాకి గురవుతున్నారు. ఇటు రుణాలు మాఫీ కాక, అటు తీసుకున్న లోన్ భారం రెండు మూడు రెట్లు పెగరడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత లోన్‌లను వడ్డీలతో చెల్లిస్తే గాని కొత్త లోన్‌లు ఇచ్చేది లేదని బ్యాంకు ఆఫీసర్లు చెప్తున్నారు. రైతుల ఖాతాలలో వడ్డమ్మిన పైసలు పడినా, ఇటీవల రైతు బంధు నిధులు జమ అయిన ఖాతాల నుండి విత్‌డ్రా చేసుకోకుండా ఫ్రీజింగ్ చేయడంతో పలువురు అన్నదాతలు నెత్తి నోరు బదులకుంటున్నారు. నాలుగున్నర ఏండ్లు అయినా రూ.1లక్ష పంట్ల రుణమాఫీ హామీ నేటికి నెరవేరలేదు. నాలుగు విడతలుగా మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ నేటి నేటికి నెరవేరలేదు. ఇప్పటిదాకా మాపీ చేసింది కేవలం రూ.37వేల లోపు మాత్రమే. ఇంకా లక్షల మంది రైతులు రుణమాఫీ నిధుల కోసం ఎదురుచూపులు చూస్తూనే ఉన్నారు. ఇప్పటికే అనేక మంది రైతులను డిఫాల్టర్లుగా ప్రకటించిన బ్యాంకలు లోన్‌లు చెల్లించాలంటూ ఇంటి మీదకు వచ్చి ఒత్తిడి చేస్తున్నారు. 2018లో తిరిగి అధికారంలో వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు నాలుగు విడతల్లో లోన్‌లు మాఫీ చేస్తామన్న చెప్పిన ప్రభుత్వం. 2022 మార్చి 31 నాటికే రూ.50వేల లోపు ఉన్న రుణాలను మాఫీ చేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు కేవలం రూ.37వేల లోపు పంట రుణాలే మాఫీ చేసింది. గతంలో రుణమాఫీ చేసిన నగదును బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి సుమారు 30 నెలల కాలం పట్టింది. ఈ మధ్యకాలంలో సదరు రుణాలకు చెల్లించాల్సిన వడ్డీ భారం రైతుల పేరిట బ్యాంకుల్లో వేలాడుతూ వచ్చింది. 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆగష్టు 31, 2014లోపు రూ.1 లక్షలోపు తీసుకున్న పంట రుణాలను పూర్తిగా మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి అందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసింది. మాజీ చేస్తానన్న రూ.1లక్షలను 15 అక్టోబర్ 2014న 25 శాతం చొప్పున 25 ఆగష్టు 2015న మరో 25 శాతం, 31 ఆగష్టు 2016న మరో 12.5 శాతం,



మిగిలిన 25 శాతం నిధులను 28 మే 2017న రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఆగష్టు 31, 2014 నుండి మే 2017 మధ్య కాలంలో బ్యాంకులో పేరుకుపోయిన రుణమాఫీ వాయిదాలకు చెల్లించాల్సిన వడ్డీలు బ్యాంకుల్లోనే రైతులపై పడింది. ఇప్పటికే 37 లోపు పంట రుణాలను మాపీ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నా నేటికి ఏ రైతుకు రుణమాఫీ నిధులు మాఫీ జరిగినాయో బ్యాంకర్లు సైతం వెల్లడించకుండా ఎందుకు గోప్యత పాటిస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. ఆడియాశలుగా, వాస్తవంగా ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో ఉమ్మడి జిల్లా పరిధిలోని డీసీసీబీ బ్యాంకులు సుమారు 93,705 మంది రైతులకు గాను సుమారు రూ.337 కోట్ల నిధులు జమ కావాల్సి ఉంది. గుండాల మండలంలో ఒక్క సహకార సంఘం పరపతి కేంద్రం పరిధిలోనే 1652 మంది రైతులకు చెందిన పంట రుణాలు సుమారు రూ.7,08,86,150లు పూర్తిగా మాఫీ జరగనున్నాయి. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 20747 మంది రైతులకు చెందిన సుమారుగా రూ.65 కోట్ల పంట రుణాలు మాఫీ జరగనున్నాయి. ఉమ్మడి జిల్లాలో డీసీసీబీ బ్యాంకు పరిధిలో 43608 మంది రైతులు రూ.25వేల లోపు పంట రుణాలు పొందిన వారు ఉన్నట్లుగా గుర్తించారు. ఇందులో అనేక మంది రైతులకు రుణమాఫీ నిధులు జమ కాలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 1,50లక్షల మంది రైతులకు రూ.800ల కోట్ల నిధులు రుణమాఫీ నిధుల కింద విడుదల కావాల్సి ఉంది. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ వ్యవహారంపై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసి ఏకకాలంలో పంట రుణాల మాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి అన్నదాతలకు ఆపన్న హస్తం అందించాల్సిన బిజేపీ మండల పార్టీ అధ్యక్షులు మరాఠీ బీరప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



**మిర్యాలగూడ రూరల్, జూలై 11 ప్రభాతవార్త**

అహార పదార్థాలలో కల్తీ జరుగుతుందన్న ఫిర్యాదు మేరకు మంగళవారం జిల్లా పుడ్‌ఇన్స్‌పెక్టర్ స్వాతి మిర్యాలగూడలో ముమ్మర తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వ్యాపారులు ప్రజల అరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని హోటళ్ల నిర్వహించాలని, హాని కలిగించే రసాయనాలు పదార్థాలు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వస్తువులు కల్తీ జరగకుండా చూసుకోవాలన్నారు. ఒక వేళ ఎవరైనా కల్తీకి పాల్పడ్డ విషయం తమ దృష్టికొస్తే ఎంతటి వారైనా సరే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. 2022,2023 సంవత్సరంలో నల్ల మిరియాలు, రెడ్డిహోటల్, సంతిశ్వర అయిల్ ట్రేడింగ్ కంపెనీపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన విషయం విధితమే. అందులో భాగంగా మిర్యాలగూడ కోర్టులో గతంలో నమోదు చేసిన మూడు క్రిమినల్ కేసులకు సంబంధించిన ఫైల్స్ కోర్టులో ప్రొడ్యూస్ చేసినట్లు తెలిపారు.

# ఛాయాదేవి దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంసి కోటిరెడ్డి



**నిడమనూరు, జూలై 11 ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన మేరెడ్డి మట్టారెడ్డి సతీమణి, రాహుల్ తల్లి ఛాయాదేవి దశదినకర్మను మంగళవారం వారి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. శాసన మండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని ఛాయాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎంపిపిలు అంకతి వెంకటరమణ, అనుముల మండల మాజీ ఎంపిపి అల్లి పెద్దిరాజు యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ కేశబోయిన జారయ్య, వెంకటేశ్వర్లు, కోట్ల సైదులు, నరసింహచారి, కాకునూరి వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు స్నేహభావంతో ఉండాలి




**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** హింసను విడనాడి ప్రతి ఒక్కరు స్నేహభావంతో ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి అన్నారు. నల్లగొండ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం లిటిల్ ఫ్లవర్స్ గర్ల్స్ జూనియర్ కళాశాలలో ర్యాగింగ్‌ను అరికట్టేందుకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ర్యాగింగ్‌కు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును కోల్పోవద్దని సూచించారు. అనంతరం పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో సిఐ గోపి, కళాశాల ప్రిన్సిపల్ సునిత తదితరులు ఉన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

*మిర్యాలగూడ క్రైం, జూలై 11 (ప్రభాతవార్త*

ఇంటికి తాళం వేసి అమెరికా వెళ్లగా..ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన మంగళవారం మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. ఎస్ఐ రాంమూర్తి తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామానికి చెందిన జ్యోతి, వెంకట్రావ్ దంపతులు అమెరికాలో ఉన్నా కుమారుడి వద్దకు ఇంటికి తాళం వేసి మూడు నెలల క్రితం వెళ్లారు. అది గమనించిన దొంగలు ఒకసారి ఇంటి తాళాలు తెరిచి ల్యాప్‌టాప్, కలర్ టివి ఎత్తుకెళ్లారు. సోమవారం రాత్రి టాటాఏసి వాహనం తెచ్చి ఇంట్లో ఫ్రీజ్, వాషింగ్ మిషన్, గీజర్ ఇతర విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారు. దొంగతనం విషయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమివ్వగా డీఎస్‌పి వెంకటగిరి ఇంటిని సందర్శించగా క్లూస్ టీమ్ బృందం ఆదారాలు సేకరించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంమూర్తి తెలిపారు.






# జిల్లా వ్యాప్తంగా రైతువేదికల వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలి

**-రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి**

*మిర్యాలగూడ క్రైం, జూలై 11 (ప్రభాతవార్త*



రైతులకు వ్యతిరేకంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం జిల్లా వ్యాప్తంగా రైతు వేదికల వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం స్థాని కంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ విధానాలతో తెలంగాణ రైతులు అభివృద్ధి చెందుతుంటే వ్యవసాయానికి మూడు గంటలు విద్యుత్ ఇవ్వాలని, అది కూడా ఉచితంగా ఇవ్వాల్సి న అవసరం లేదనడాన్ని తీవ్రంగా ఖండించారు. రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 12, 13 తేదీల్లో రైతువేదికల వద్ద రైతులందరూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 11 (ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఆ తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జరిగిన వైఫల్యాలనుతిప్పికొట్టాలని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం హుజూర్‌నగర్‌నియోజకవర్గ యూ త్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎంపి క్యాంప్ కార్యా లయంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ బట్టు శ్రీకాంత్ యూరో అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతి గ్రామంలో విత్ ఐవైసి యాప్ ద్వారా చేయాల్సిన సర్వే గురించి వివరించారు. ప్రభుత్వ వైఫలా ్యలను ప్రజలలోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి యడవెల్లి వీరబాబు, పులి బాలకృష్ణ, రాము, కృష్ణ, మీరా తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.19వేల వేతనాలు ఇవ్వాలి

*హుజూర్‌నగర్ జూలై 11 (ప్రభాతవార్త*

గ్రామాలలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.19వేలు వేతనం తప్పనిసరిగా ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలో నిరవధిక సమ్మెలో పాల్గొని పారిశుద్ధ్య కార్మికులకు సంఘీభావం తెలిపి వారి సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వంవెంటనే పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి రావాల్సి న అలవెన్సులు అందజేయాలన్నారు. వారి డిమాండ్‌లను నెరవేర్చకపోతే సమ్మె కొనసాగితే గ్రామాలు మురికి కూపాలుగా మారతాయన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని తీసివేసి పాత పద్ధతిలోనే నియామకాలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, గాంధీ, జక్కుల రమణపాల్గొన్నారు.



# పోలీస్‌స్టేషన్‌లో హిజ్రాల వీరంగం

*మిర్యాలగూడ క్రైం, జూలై 11 (ప్రభాతవార్త*



మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం హిజ్రాలు వీరంగం సృష్టించారు. యాచన ద్వారా వచ్చిన డబ్బు పంపిణీలో తేడాలు వస్తున్నాయని వర్గం హిజ్రాలు మరో వర్గం హిజ్రాలకు నడుమ గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలో పోలీస్‌స్టేషన్ వరకు వచ్చి ఫిర్యాదు చేసుకున్నారు. ఈ క్రమంలో పోలీస్ ప్రాంగణంలో ఇరువర్గాల నడుమ వాదులాట జరిగింది. ఈ క్రమంలో ఓ వర్గం వారు మరో వర్గం వారిపై రాళ్లు చెప్పులతో దాడి చేశారు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కుటుంబ నియంత్రణను సంతోషకరమైన ఎంపికగా మారుద్దాం.

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 11 (ప్రభాతవార్త*

మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్వాతంత్ర అమృతోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దాం- కుటుంబ నియంత్రణను సంతోషకరమైన ఎంపికగా మారుద్దాం.. అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి మండల ఆరోగ్య విస్తరణాధికారి గజగంటి ప్రభాకర్ మాట్లాడుతూ దేశ జనాభాను అరికట్టడంలో ఆరోగ్యశాఖ ఎంతో కృషి చేస్తుందన్నారు. కుటుంబ నియంత్రణను పాటించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య సిబ్బంది వద్ద ఉచితంగా దొరికే తాత్కాలిక పద్ధతిని సద్వినియోగం చేసుకోవాలని, శాశ్వత పద్ధతి ద్వారా కుటుంబ నియంత్రణ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది శ్రీనివాస్, విజయలక్ష్మి, అలివేలు మంగ, విజయ, వరలక్ష్మి, విజయశ్రీ, రూప్సీ రాణి, సావిత్రి, లలిత, ప్రశాంతి, సమత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు అండగా పిల్లుట్ల రఘు

*మఠంపల్లి జూలై 11 (ప్రభాతవార్త*



తమ డిమాండ్లను పరిష్కరించాలని గత ఆరురోజులుగా మఠంపల్లి మండలకేంద్రంలో గ్రామపంచాయితీ పారిశు ద్ధ్య కార్మికులు సమ్మె చేస్తున్నారు. మంగళవారం వారికి ఓజో ఫౌండేషన్ సభ్యులు సంఘీభావం తెలిపారు. ఓజోఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న వారికి సంఘీభావం తె లి పి 200 కేజీల బియ్యం, 20 కేజీల కందిపప్పు వారికి అందజేసి మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు మరువలేనివని వారికి తగు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరా రు. ప్రస్తుతం వారికి ఇచ్చే చాలీ చాలని జీతాలతో ఇంటిలో గడవడం ఇబ్బందిగా ఉన్నందున తక్షణమే వారికి రు.18,500ల కనీస వేతనం చెల్లించాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్య దర్శి రన్‌మియా, మన్నెం వేణుయాదవ్, వి.రామోజీగౌడ్, షేక్ నాగుల్ మీరా, సా దాసోతు రవినాయక్, వై.సుధాకర్, బి.సైదులు, అనిల్‌గౌడ్, సాయిబాబా, రాజునాయక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

*మఠంపల్లి జూలై 11 (ప్రభాతవార్త*

మండలంలోని పెదవీడు రెవిన్యూపరిధిలోని సర్వేనెం.540లో గల ప్రభుత్వ భూమిని అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ భూమిని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. పెదవీడు రెవిన్యూ పరిధిలోని 540 సర్వేనెం.లో 45 ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో చౌటపల్లి వద్ద ఉన్న కామాక్షి సిమెంట్ పరిశ్రమకు లీజుకు ఇవ్వడం జరిగింది. అట్టి పరిశ్రమ మూత పడటంతో ఆ భూమిని పలువురు గిరిజనులు, వివిధ కులాలకు చెందిన వారు ప్లాట్లు ఏర్పాటు చేసుకున్నారు. పలువురి ఫిర్యాదుతో గతంలో రెవిన్యూవారు ప్రభుత్వ భూమి అని బోర్డులను ఏర్పాటు చేశారు. అట్టిభూమిని అడిషనల్ కలెక్టర్ పరిశీలించి స్థానిక ఎమ్మార్వో సాయగౌడ్‌ను భూమి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## నా కుమారునిపై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయగలరు.

**సూర్యాపేట,జూలై 11, ప్రభాతవార్త:**
నా కుమార్ పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని మీసాల వెంకటమ్మ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ భర్త మీసాల దేవయ్య అనారోగ్యంతో మరణించడంతో, అతని ప్రభుత్వ ఉద్యోగాన్ని తమ పెద్ద కుమారుడైన మీసాల ప్రమోద్ కుమార్ కి అట్టి ప్రభుత్వ ఉద్యోగాన్ని తమ యోగక్షేమాలు చూసుకుంటానని చెప్పి నమ్మబలికిచ్చి అట్టి ఉద్యోగాన్ని పొందారు . కానీ అతను తల్లి నేను నన్ను ఇబ్బందులకు గురి చేస్తూ ఇంటి నుండి బయటకు పంపించారు. ప్రస్తుతానికి అతను సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో , జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్నారు కావున అతనిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## సూర్యాపేట వార్త

## మురుగు కాలువ పనులు నిర్మాణాన్ని చేపట్టాలి

**ఆలేరు, జూలై 11, ప్రభాతవార్త:**
ఆలేరు మున్సిపల్ పరిధిలో 11, 13 వార్డులలో ప్రవహిస్తున్న కాలువలలోని మురుగును తొలగించి కాలువ నిర్మాణం చేపట్టాలని కాలువల పక్కన ఉన్న స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ సింగిల్‌విండో మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్ చెప్పారు. మంగళవారం రోజున సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని పెద్దమ్మ వాడ రంగనాయక వీది కుమ్మరి వాడలోని కాలువలను పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువలను ఎప్పటికప్పుడు పూడుక తీసి శుభ్రం చేయకపోవడం వలన వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు ఈ కాలువల విస్తీర్ణం వరద నీటికి సరిపోక రంగనాయక వీది పెద్దమ్మ గుడి కుమ్మరి వాడ లోని అనేక కాలవనీలు జలమేమవుతున్నాయని కేవలం వరదలు వచ్చినప్పుడు హడావిడి చేయకుండా ముందుగా వరద సాఫీగా పోయే విధంగా కాలువలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. దడిగే మల్లమ్మ ఇంటి నుండి ఈదమ్మ గుడి వరకు కాల్వ నిర్మాణం కోసం శంకుస్థాపన శిలాఫలకం వేసినప్పటికీ పనులు ప్రారంభించకపోవడం వలన ప్రతి వర్షాకాలం మాదిగిగానే ఈసారి కూడా పలు కాలనీల ప్రజలు అనేక వెవస్థలు పడవలసిన పరిస్థితులు వస్తాయని మున్సిపల్ అదికారులు రెవిన్యూ ఇప్పటికైనా వెంటనే స్పందించి కాలువలను శుభ్రం చేసి వరదు నీరు సాఫీగా వెళ్లే విదంగా చర్యలు తీసుకోవడం వలన



అక్కడి కాలనీ ప్రజల కష్టాలు తగ్గుతాయని అన్నారు. రోడ్డు కింద కల్వర్టులు ఉన్నచోట ఖాళీ స్థలాన్ని కొంతమంది మట్టిపోసి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని దీనివల్ల కాల్వ విస్తీర్ణం తగ్గి కింద ఉన్నటువంటి కాలనీలు ముంపు బారిన పడతాయని వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి కాలువల పక్క స్థలాన్ని కబ్జా కూడా కాకుండా కాపాడాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మొరిగాడి రమేస్, ఘనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్, ఘనగాని రాజు, ఎండి మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**ఆత్మకూర్ఎస్, జూలై 11, ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తుంటే దానికి విరుద్దంగా విదేశాల్లో తిరుగుతూ ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులను హేళన చేస్తు మాట్లాడిన దురహంఖరానికి నిరసనగా మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో బొడ్రాయి సెంటర్ వద్ద మంగళవారం సూర్యాపేట దంతాలపల్లి రహదారిపై నిమ్మికల్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్దం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తూడి నరసింహారావు మాట్లాడుతూ రైతుల గురించి అనాలోచితంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డిని తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొంతం సత్యనారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, బీసీసెల్ మండల ప్రెసిడెంట్ కాసాగాని బ్రహ్మంగౌడ్, బిజిగా సైదులు, సతీష్, ముత్తయ్య, జంగ వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, వీరారెడ్డి, ఉపేందర్, రవి, గ్రామశాఖ అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు డైరెక్టర్లు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


**ఆలేరు, జూలై 11, ప్రభాతవార్త:**
తెలంగాణ రైతులకు మూడు గంటలు కరెంట్ ఇస్తే చాలు అన్ని కేసీఆర్ అనవసరంగా 24 గంటల ఉచిత కరెంట్ దండగని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేయడంతో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలు రైతులే దండగా అని చెప్పినా ఆశ్చర్యపోనక్కరలేదు అని రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందనే కనీస ఇంగితం లేకుండా మాట్లాడుతున్నడు అని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రైతులు రాత్రి పూట పొలానికి నీళ్లు కట్టడానికి పోయి ఎంతోమంది పాము కాటుకు బలైపోయేవారని గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో రైతులు తమ వీలుని బట్టి పొలానికి వెళ్లి నీళ్లు కడుతున్నారు. పైగా కేసీఆర్ పాలనలో సాగు పెరిగింది. అందుకు తగ్గట్టుగానే విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని చెప్పారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుండే



సంపత్, పత్తి వెంకటేష్, ముర్నాల రమణారెడ్డి, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, సారాబ్ సంతోష్, దయ్యాల సంపత్, పల్లె మహేష్, ఎస్కే మహమ్మద్, ఎంపీ ఫయాజ్, బింగి గణేష్, రామ్మూర్తి హెమెందర్ నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య సేవలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**ఆలేరు, జూలై 11, ప్రభాతవార్త:**




ఆలేరు పట్టణ కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాంగ్రెస్ భవనంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీర్ల ఐలయ్య చేస్తున్న సేవ కార్యక్రమాలను చూసి చేరామని అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, యాదాద్రి జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, వెంకటస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, లోకేష్, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, సారయ్య, మాస్కూద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**ఆలేరు, జూలై 11, ప్రభాతవార్త:**



భరతమాత ముద్దుబిడ్డ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవం పురస్కరించుకొని, మంగళవారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాశికంటి సంపత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్, అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పేరపు ఆనంద్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంతుల శంకర్, బీజేపీ పట్టణ కార్యదర్శి అయిలి సందీప్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్, కాతవరపు సాయి, ఎగ్గిడి బాలరాజ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

**ఆలేరు, జూలై 11, ప్రభాతవార్త:**



మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు జన్మదినం సందర్భంగా శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, రైతు విభాగం అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మోకాళ్ళపై నిరసన

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దానిని నిరసిస్తూ పోచంపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 11వ పీఆర్సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ 19ను చెల్లించాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి కేటగిర్ల వారీగా వేతనాలు పెంచాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సమ్మెలో ఉన్న కార్మికులపై అధికారులు, సర్పంచ్‌లు, వేధింపులకు గురి చేయవద్దని వారు కోరారు. కార్మికులపై అధికారులు సర్పంచ్‌ల వేధింపులకు గురి చేస్తే ఆందోళన



నిర్వహిస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాన్‌పాషా, గంగయ్య, నరసింహా, మల్లేష్, లింగస్వామి, రాణి, ఇంద్రమ్మ, జయమ్మ, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని అందరిని పర్మినెంట్ చేయాలి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కార్మికులు అందరిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని కారోబార్ బిల్ కలెక్టర్ పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండలం అధ్యక్షులులక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాస్, మండల నాయకులు పడాల శ్రీనివాస్ (న్యాయవాది), అచ్చయ్య శ్రీనివాస్, పంచాయతీ కార్మికుల అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మీనరసింహా, ఉపాధ్యక్షులు



ఎరుకల స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలం, ప్రచా కార్యదర్శి బూసి శేఖర్, కోశాధికారి తూటి కృష్ణ, కార్యవర్గ సభ్యులు పలుగుల్ల ప్రశాంతి, ధానావత్ మల్లేష్, భూక్యా బాలాజీ, గోపాల్, బాచ్య, గోవిందు, పద్మ, పోచమ్మ, నల్ల కరుణాకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిభిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

ఉచిత వైద్యశిభిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, మాజీ సర్పంచ్ కసావు శ్రీనివాస్‌గౌడ్, విజ్ఞాన పాఠశాల కరస్పాండెంట్ రాంరెడ్డిలు కోరారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రశాంత్ నగర్ హోంలో మంగళవారం డా.సీహెచ్. ఉపేందర్, డా.సీ.హెచ్.ప్రశాంత్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని మలక్‌పేటలోని యశోద హస్పిటల్స్‌లో వారు స్థానికులకు ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని పలు వైద్య పరీక్షలు చేసుకుని మాట్లాడారు. ఈ వైద్య శిభిరంలో గుండె, ఎముకలు, గైనకాలజీ, సాధారణ వ్యాధులుపై ప్రజథ చికిత్స చేయించుకున్నారు. పలు సమస్యలు ఉన్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్‌ల సలహా మేరకు ఉచితంగా జీఆర్‌బీఎస్, బీపీ, ఈసీజీ, టూడీ ఈవో వంటి పరీక్షలను నిర్వహించి రోగులకు పలు



సూచనలు, సలహాలను ఇచ్చారు. సుమారు 250 మంది ఉచితంగా పరీక్షలు చేస్తున్నట్లు డా.సీ.హెచ్.ఉపేందర్ వెల్లడించారు. డా.షోయబ్, డా.ప్రత్యూష, డా.రత్నమాల, ఉమాదేవిల ఆధ్వర్యంలో వివిధ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శివకుమార్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల పెంపు, పర్మినెంట్ చేయాలని ర్యాలీ

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరుకుంది. దీంతో సీఐటీయూ, ఏఐటీయూసీ, టీజీకేబీయూ, ఐఎఫ్‌టీయూ యాదగిరిగుట్ట మండల శాఖల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పట్టణ ప్రధాన కూడళ్ళలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 11వ పీఆర్సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ 19ను చెల్లించాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి కేటగిర్ల వారీగా వేతనాలు పెంచాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ



సిబ్బంది, సీఐటీయూ, ఏఐటీయూసీ, టీజీకేబీయూ, ఐఎఫ్‌టీయూ యాదగిరిగుట్ట మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు బతుకమ్మలతో నిరసన

**మోటకొండూర్, ప్రభాతవార్త :**

మోటకొండూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బోగారం వీరస్వామి జేఏసీ మండల కోశాధికారి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల కన్వీనర్ గోసాంగి పరమేశ్వర్, బొట్ల గణేష్, మరియాల యాదయ్య, అశోక్, రవి, గడ్డం అంజయ్య, దయాకర్, మణెమ్మ యాదమ్మ, అరుణ, ఎల్లమ్మ, పద్మ, కవిత, సర్వమ్మ, తదితరులు పాల్గొన్నారు.



యాద్రాద్రి భువనగిరి వార్త

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండల కేంద్రంలో బిజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు నాయకులు బండి సంజయ్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో పలు హాస్పిటల్‌లో బిజేపీ నాయకులు రోగులకు బ్రేడ్, పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, న్యాయవాది పడల శ్రీనివాస్, బండి సంజయ్, అభిమాన సంఘం నాయకులు గోరికర్ శ్రీను, తరుణి శ్రీహరి, కర్రె రాజ్‌కుమార్, చంద్‌పాషా, గొర్ల రాంచంద్రం, బాబు, కందుకూరి వేణు, మేకల పండు, అనిల్, శ్రీకాంత్, భాను, సాయి, గణేష్, నర్సింహాచారి, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంటు దండుగా అనడం పట్ల టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలను ఖండిస్తూ బిఆర్ఎస్ తుర్కపల్లి మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆయన దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, సర్పంచులు నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, నాగారం మహేందర్, వెన్నకూచి రామ్మోహన్‌శర్మ, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, నాయకులు మాధవరం విష్ణు, గుండ ప్రభాకర్, మోతీరాం నాయక్, లచ్చి రామ్‌నాయక్, కనకరాజు, లింగం, ప్రేమ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శీల భవాని పండుగ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం మోతీరామ్ తండ గ్రామపంచాయతీలో సర్పంచ్ బానోత్ బిచ్చు నాయక్ ఆధ్వర్యంలో శీతల భవాని పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జొన్నలతో గుడాలు వండి దేవునికి నైవేద్యంగా పెడతారని, పెళ్లి కానీ అమ్మాయిలు ఈ పండుగ చేయడం వల్ల పాడిపంటలు పండి, పశుగ్రాసం పెరిగి, పశువులు సమృద్ధి, పెళ్లి కాని అమ్మాయిలు పెళ్లిళ్లు కావాలని, వారికి మంచి భర్తలు రావాలని కోరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బానోత్ వెంకటేష్, బానత్ గమ్లి, బానోత్ శ్రీనునాయక్, బానోత్ హరికుమార్ నాయక్, బానోత్ మంగిత్య, బానోత్ వినోద్ నాయక్, బానోత్ నాగేష్, జయేందర్ నరేందర్, పాల్య, వాలియా తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నేరేడుచర్లటౌన్ జూలై 11 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం మండలంలోని పత్తేపురం, దాచారం, సోమారం గ్రామాలకు చెందిన పలువురికి రూ.82,500ల చెక్కులను ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, మారె ్కట్ కమిటిచైర్మన్ నాగండ్ల శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబులు లబ్ధిదారులకు మంగళవారంపంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల ఆరోగ్యానికి భరోసానిస్తుందన్నారు. నియోజకవర్గంలో దరకాసు_ చేసుకున్న ప్రతి ఒక్కరికీ హుజూర్‌నగర్ శాసనసభ ్యులు శానంపూడి సైదిరెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు మద్దతునిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి అనంతు శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు సోమిరెడ్డి, ఉపాధ్యక్షులు జగతయ్య, సుదర్శన్,



సర ్పంచ్‌పల్లెపంగు నాగరాజు, మచ్చ పాపులు, నాయకులు సతీష్, రఫీక్, వీరస్వామి, వీరబాబు, రవి, రాజు, వెంకట్‌రెడ్డి, జక్కన ్న, శ్రీధర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్**

నేరేడుచర్లటౌన్ జూలై 11 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌నేరేడుచర్ల మండలశాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్స రాలనుండి పదోన్నతులు ఇవ్వకపోవడం వలన సీనియర్ ఉపాధ్యా యులు పదోన్నతి పొందకుండానే పదవీ విరమణ చేశారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా ఉన్నటువంటి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ం ఇటీవల తీసుకొచ్చిన నూతన జాతీయవిద్యా విధానాన్ని 2020 రద్దు చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన రూ.3వేల



వేతనాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల ఖాళీలను తాత్కాలిక ఉపాధా ్యయులతో నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాయిస్ ఆఫ్‌తెలంగాణ టీచర్ పత్రిక జిల్లా కమిటి సభ్యులు బి.సైదులునాయక్, నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షుడు వై.కృష్ణయ ్య, ప్రధాన కార్యదర్శి బి.అక్కయ్య, ఉపాధ్యక్షులు ఎ.వెంకటేశ్వర్లు, సీనియర్ ఉపాధ్యాయులు కె.వెంకటేశ్వరరావు, వి.రమేష్, కె.ఎల్లయ ్య, టి.రాఘవరెడ్డి పాల్గొన్నారు.

# నోటు పుస్తకాలు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు

నేరేడుచర్లరూరల్ జూలై 11 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 1989-90 సంవత్స రంలో పదవ తరగతి విద్యనభ్యసిం చిన పూర్వ విద్యార్థులు విద్యార్థులకు రూ.10వేల విలువ గల చూచిరాత నోటుపుస్తకాలను మంగళవారం అందజేశారు. ఇదే బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని దాసరి రంగమ్మ ప్రేరణతో తన కూతురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని దాసరి నవ్యశ్రీ తాతగారు వాసికర్ల సీతయ ్య జ్ఞాపకార్థం పాఠశాలకు సిసి కెమెరాల ఏర్పాటు కోసం రూ.10వేలు అంది ంచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యా ర్థులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌భాషలు ధారాళంగా చదువుటకు, ఆ భాషల్లో చేతివ్రాత ెరుగుపడుటకు చూచివ్రాత నోట్ పుస్తకాలు అందించడంతో పాటు పాఠశాలలో విలువైన పరికరాలు, సామాగ్రి రక్షణ నిమిత్తం సిసి కెమెరాల ఏర్పాటుకు సహక రించడంఅభినందనీయమన్నారు. ఈ కార ్యక్రమంలో పూర్వ విద్యార్థులు తురక వెంకటేశ్వర్లు, పి.వెంకటరత్నం, శ్రీనివాసాచారి, సిహెచ్.వెంకటరెడ్డి,



తురక రాము, లక్ష్మినర్స య్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు అనిల్‌కుమార్, సైదులునాయక్, వెంకటేశ్వరరావు, కృష్ణయ ్య, అక్కయ ్యబాబు, రాఘవరెడ్డి, రమేష్, ప్రధానోపాధ్యాయురాలు కట్ట మాధవి, ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, ఎ.అశోక్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, ఎన్.కోటిరెడ్డి పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

మేళ్ళచెరువు జూలై 11 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం మండలస్థాయి గ్రామపంచాయితీ సిబ ్బంది, పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మెలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, సిపిఎంమండల కార్యదర్శి వట్టెపు సైదులు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామపం చాయితీల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను, న్యాయమనైన వారి కోర్కెలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. గ్రామపంచాయితీలలో 1988నుండి నేటి వరకు పని చేస్తున్న వివిధ స్థాయిల ఉద్యోగుల ను నేటి వరకు పర్మినెంట్ చేయలేదని, వెంటనే వారందరినీ రెగ్యులర్ చేయాలని, అర్హులకు కార్యదర్శులుగా పదోన ్నతులు ఇవ్వాలని, కనీస వేతనం రూ.25వేలు ఇవ్వాలని, మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. గ్రామాల పరిశుభ్రతకు, గ్రామాల అభివృద్ధికి గ్రామపంచాయితీ సిబ ్బంది ప్రతిరోజు శాయశక్తులా పని చేస్తున్నారని, వారి కుటుంబాలకు తప్పనిసరిగా న్యాయం చేయాలని కోరారు. తదుపరి మండల అధికారులకు, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలను అందజేశారు. ఈ సమ్మె




శిబిరంలో సోమిరెడ్డి మంగమ్మ వెంకటరెడ్డి, అన్నెపంగు శంభయ ్య, సంఘ అధ్యక్షులు అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగ వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, సాదం వెంకన్న, కీతవరపు సైదులు, చలమంచి వెంకటేశ్వర్లు, భూక్య సైదా, మోష,నాగేశ్వరరావు, వీరయ్య, నాగిరెడ్డి, కాశీనాథం, కోటయ ్య, కాశయ్య, కరుణాకర్, మరియమ్మ, భూలక్ష్మి, వనితి,జ్యోతి, రాణి, ఉప్పలమ్మతో పాటు అన్నిగ్రామాల సిబ ్బంది పాల్గొన్నారు.

## హుజూర్ నగర్




# వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ

నేరేడుచర్లటౌన్ జూలై 11 ప్రభాతవార్త



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, వాసవి డైమండ్ స్టార్ కెసిజిఎఫ్ ఆర్.రవిచంద్రన్ చిత్రలపెళ్లిరోజు సందర్భంగా మంగళవారం నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో వాసవి వనితాక్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శి గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, కందిబండ శ్రీనివాసరావు, తడకమళ్ల పరమేశం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తండాలలో 400 లీటర్ల నాటుసారా ధ్వంసం

మేళ్ళచెరువు జూలై 11 ప్రభాతవార్త



మండలంలోని హేమ్లతండా, జగ్గుతండా, వెల్లటూరు గ్రామాలలో మంగళవారం పోలీస్‌శాఖ, ఎక్సైజ్‌శాఖ జాయిం ట్ ఆపరేషన్ కార్యక్రమంలో అక్రమంగా తయారు చేస్తున్న 400లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. సంబందిత బాధ్యులపై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమాలలో పోలీస్, ఎక్సైజ్‌శాఖ అధికారులు రామకృష్ణారెడ్డి, సురేష్ యాదవ్, వెంకన్నతోపాటు రెండు శాఖల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల అభివృద్ధికి సహకరిస్తాం

మేళ్ళచెరువు జూలై 11 ప్రభాతవార్త



మండలంలోని వెల్లటూరు గ్రామంలో మంగళవారం జరిగిన కల్లు గీత కార్మికుల సమావేశంలో కౌండిన్య గౌడ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కెఎల్ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ కల్లు గీత కారి ్మకులందరికీ లైసె న్సలు మంజూరు చేయించి స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వ పథకాలు మంజూరు చేయించి, కల్లుగీత కార్మికుల కుటుంబాలకు మేలు చేస్తామని హామీ ఇచ్చారు. లైసెన్సలు ఇపి ్పంచేందుకు 110మందిని ఎంపిక చేసి జాబితా సిద్ధం చేశారు. ఈ సమావేశంలో ఎకై ్సజ్ ఎస్ఐ వెంకన ్న, నాగన ్న, దాసు రామయ్య, రౌతు నాగరాజు, కొండలు, వెంకటేశ్వర్లు, దాసు వీరరాజు, శ్రీనివాస్, సైదులుగౌడ్‌తోపాటు పెద్ద సంఖ్యలో కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

# మెట్ట పంటల పరిరక్షణకు అవగాహన కల్పించాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలో సాగు చేసిన మెట్ట పంటల పరిరక్షణకు అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ కార్యాలయంలో రెవిన్యూ, ఇరిగేషన్, వ్యవసాయశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో లక్ష ఎకరాల్లో మెట్ట పంటలు సాగు చేసే అవకాశం ఉన్నందున అధికారులు పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నీటి లబ్ది తక్కువగా ఉన్న చెరువులు, కుంటలను కాళేశ్వరం, మూసీ ప్రాజెక్టులను నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు పెరిగి మెట్ట పంటల పరిరక్షణకు అవకాశం ఉన్నందున అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రాజెక్టుల నీటి లభ్యత వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ శివధర్మతేజ, డిఆర్వో



రాజేంద్రకుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భద్రునాయక్, విజయ్‌కుమార్, తహసీల్దార్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మధ్యహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

పెన్‌పహాడ్, జూలై 11 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేం ద్రంలో ఎంఈవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ మాట్లాడుతూ కనీస వేతనాలను పొందకుండా సామాజిక భాధ్యతతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద పిల్లల కొరకు నిరంతరం ఎంతో ఒర్పుతో తక్కువ పారితోషికంతో పనిచేస్తున్న మహిళల ఏజెన్సీల పట్ల తెలంగాణ ప్రభుత్వం అంటీముట్టనట్లుగా ఉందని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా ప్రకటించిన రూ. 3 వేలు కూడా అందని పరిస్థితి నెలకొందన్నారు. మద్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం నెలకు రూ. 21 వేలు అందించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, వంటకు గ్యాస్‌ను సరఫరా చేయాలని, గ్రుడ్లు సరఫరా చేయాలని, పెరిగిన నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలకనుగుణంగా బడ్జెట్ పెంచాలన్నారు. అనంతరం పలు




డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మని సాయమ్మ, గోవిందమ్మ, ధనమ్మ, మల్లమ్మ, మహబూబా, సరిత, మానస, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కలిగి ఉండాలి

మోతె, జూలై 11 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను కలిగి ఉండాలని అరుణాచల రుద్రాక్షస్వామి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ అరుణాచలం పంచభూత లింగక్షేత్రాలలో ఒకటని, జీవితంలో ప్రతి ఒక్కరు ఒక్కసారి లింగక్షేత్రాల చుట్టూ గిరి ప్రదక్షిణ చేయాలని తెలిపారు. అరుణాచలం ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు దర్శనం చేసుకుంటారన్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఆధ్యాత్మికత కోసం రోజూ కొంచెం సేపు సమయం కేటాయించాలనా న్నరు. ప్రతి ఒక్కరు తోటి వారిని గౌరవించాలని, వివాదాలకు దూరంగా ఉండాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో గడప గడపకు అరుణాచల చిత్రపటం, ప్రతి గడపలో అరుణాచల శివనామ జపమే లక్ష్యంగా అరుణాచల ధర్మప్రచార రథం బయలుదేరిందన్నారు. మోతె మండలం



నుండే ప్రచార రథం బయలుదేరుతుందన్నారు. తెలుగు భక్తుల కోసం అన్నదాన సత్రం నిర్మించడం జరిగిందన్నారు. స్వామీజీని భక్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలివేలు, ఎంపిటిసి విద్యావతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, యాదగిరి, సామ హరేందర్‌రెడ్డి, సురకంటి వెంకటరెడ్డి, అప్పల లక్ష్మయ్య, నాగేశ్వరరావు, కుంట నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మోతె, జూలై 11 ప్రభాతవార్త

తమ న్యాయమైన కోరె ౖలను తీర్చాలని, కనీస వేతనం, రెగ్యులరైజేషన్, ప్రమోషన్లు వంటి డిమాండ్లు ప్రభుత్వం తీర్చడంలో విఫలమైందని ఎంతో కాలంగా ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకుంటున్నా బుట్టదాఖలు చేస్తుండడంతోనే కార్మికులు సమ్మె బాట పట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. పంచాయితీ కార్మికుల సమ్మె శిబిరంలో భాగంగా మంగళవారం ఆయన దీక్షా శిబిరంలో వారితో పాటు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కనీస వేతనం, రూ. 10 లక్షల జీవిత భీమా, ఉద్యోగ భద్రత వంటి అన్ని అంశాలను అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే



తీర్చాలని ఆయన గ్రామ పంచా యితీ కార్మికుల తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాతృనాయక్, సామ వెంకటరెడ్డి, పులి ఈదయ్య, నవీన్ యాదవ్, చిరంజీవి, సంజీవ, లక్ష్మీనా రాయణ, చిట్యాల రవిచంద్ర, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## ఖమ్మంపాటి వెంకమ్మ మృతి కుటుంబానికి తీరని లోటు

పెన్‌పహాడ్, జూలై 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని సింగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఖమ్మంపాటి లింగయ్య తల్లి వెంకమ్మ మృతి చెందడంతో మంగళవారం డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ ఆమె భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర ్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పేర్ల శ్రీధర్‌యాదవ్, గుండాల లింగయ్య, మున్న సుధీర్, పాపాచారి, ఖమ్మంపాటి శ్రీనివాస్, మాద పవన్ తదితరులు ఉన్నారు.




## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

పెన్‌పహాడ్, జూలై 11 ప్రభాతవార్త



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు కేసిరెడ్డి కోటిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. రాములు మాట్లాడుతూ దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోటిరెడ్డి విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమన్నారు. ఈ కార ్యక్రమంలో నాయకులు నల్లపు శ్రీనివాస్, రణపంగ సైదులు, మామిడి నవీన్, గుండు మణిదీప్, మామిడి సందీప్, సాయి, ఉపాధ్యాయులు గోవింద్, సుదర్శన్, జ్యోతిర్మయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రంఅందచేత



పెన్‌పహాడ్, జూలై 11 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల కేంద్రమైన పెన్‌పహాడ్‌లో కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత ్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగు కృష్ణ, జిపి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెలో భాగంగా అనాజీపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఎంపిటిసి గద్దల నాగరాజు పంచాయితీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్మికులకు రూ. 1000 ఆర్థిక సహాయం అందజేశారు.

# రైతు వ్యతిరేకి రేవంత్‌రెడ్డి

పెన్‌పహాడ్, జూలై 11 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికీ రైతు వ్యతిరేక పార్టీ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బొమ్మను దహనం చేశారు. రేవంత్‌రెడ్డి విదేశాల్లో తిరుగుతూ రైతులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో వ్యవసాయాన్ని పండుగలా మార్చాడాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల విషం కక్కుతుందన్నారు. రేవంత్‌రెడ్డి వెంటనే భేషరతుగా తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. రైతుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రఫీ, కొండా జానకిరాములు, దంతాల వెంకటేశ్వర్లు, దాచేపల్లి సుధాకర్, మామిడి పరంధాములు, శోభన్‌బాబు, మామిడి వెంకటయ్య, ఒగ్గు గోపి, దాసరి శ్రీనివాస్, కొండేటి సుధాకర్, ప్రవీణ్, విజయ్, షఫీ, కట్ల నాగార్జున, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి చేరికః ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. జూలై 11:

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హాలియా మున్సిపాలిటీ రెండవ వార్డు, 6వ వార్డు మాడుగులపల్లి మండలం అభంగాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వా నించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజక వర్గంలో ప్రతి ఒక్క ఇంటికి అందుతున్నటువంటి అనేక రకాల సంక్షేమ పథఖాలు, అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. కార్య క్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, ఎంపీపీ బొల్లం జయమమ, మార్కెట్ చైరన మన్లు మర్ల చంద్రారెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, బహునూతల నరేందర్, దూళిపాల రామచంద్రయ్య, యడవల్లి మహేందర్‌రెడ్డి, కామెర్ల జానయ్య, అంబటి రాంబాబు, ఎన్నమల్ల సత్యం,



కలకొండ వెంకటేశ్వర్లు, సురభి రాంబాబు, చిరుమామిళ్ల శ్రీనివాస్, దోరేపల్లి వెంకన్న, పగిళ్ల సైదులు, చాపల సైదులు, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల వినూత్న నిరసన

### ....అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

త్రిపురారం,11జులై,ప్రభాతవార్త:

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం ఆరవ రోజుకు చేరుకుంది.పంచాయితీ కార్మికులు అండ్ ఎంప్లాయిస్ జెఏసి ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు దీక్షా శిభిరంలో పాల్గొన్న కార్మికులుసంఘం జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి వినూత్న నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు రోజులుగా శాంతియుత పద్దతిలో నిరసన వ్యక్తం చేస్తున్న తమ సమస్యలపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం శోచనీయం అన్నారు. ప్రభుత్వం తమ సమస్యల పరిష్కా రానికీ చర్యలు చేపట్టకుంటే రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సమ్మె దశలవారిగా ఉధృతం చేస్తామన్నారు. సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి దైద శ్రీను



సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల గౌరవ అధ్యక్షులు చింతలకుంట్ల వెంకన్న,కార్యదర్శి అల్లాడి శ్రీను,హుస్సేనమ్మ, పెంటయ్య, ముత్తమ్మ, మేకల సైదులు, నాగరాజు, వెంకన్న, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

తిరుమలగిరి సాగర్, జులై 11, ప్రభాతవార్తః




విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నేడు పాఠశాలలు, కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ డిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్‌లు అన్నారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఒక వైపు ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్ ఫీజుల దందా నడుస్తుందన్నారు. విద్యాసంస్థలఫీజులుదందా కొనసాగుతుంటే మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు ఖమ్మంపటి సాయి, అలేటి చందు, గోపి, రాజేష్, సందీప్, మనోజ్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్క కార్మికుడు లేబర్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు 11 ప్రభాతవార్త

మోత్కూరు మండల కేంద్రంలోని మున్సిపాల్టీ పరిధిలో మోత్కూరు మున్సిపాల్టీ బిఆర్ఎస్‌కెవై అధ్యక్షుడు బందెల శ్రీనివాస్ మంగళవారం కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి అభివృద్ధి ప్రధాత డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని అన్నారు. గత పాలకులు కార్మికుల గురించి పట్టించుకోలేదని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ కార్మికుల సంక్షేమ కోసం పాటు పడుతున్నారని అన్నారు. మోత్కూరు మున్సిపాల్టీ పరిధిలోని అన్ని రంగాల కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను అతి త్వరలో ఎమ్మెల్యే అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ మండల ప్రధాన కార్యదర్శి చెడిపల్లి ఆనంద్, ప్రభాకర్, లారీ యూనియన్ అసోషియేషన్ అధ్యక్షులు నరేందర్, గౌరవాధ్యక్షులు మునీరుద్దీన్, శ్రీశైలం, సుబ్బు, హామాలీ అధ్యక్షులు సూరిబాబు, ఉపాధ్యక్షులు భిక్షం, రాములు, యాదగిరి, సోమయ్య, ఎలక్ట్రిషన్ అధ్యక్షులు రోశయ్య, ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, సోమనర్సి, చింటు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందాం ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, జూలై 11 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో నెలకొన్న ప్రధాన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరగుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక 13వ వార్డులో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కరించి నిధులు మంజూరు చేయడం పట్ల కౌన్సిలర్ సల్తున్ రాజు హర్షం వ్యక్తం చేస్తూ కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యేను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఎవి.నర్సింహారావు, గౌరవ అధయ క్షులు కానుగు నర్సింహా, మిర్యాల శ్రీహరి, బాలగోని శ్రీనివాస్, కొత నర్సింహా, కోడి కృష్ణ, వనం మధు, మంచికంటి శంకర్ తదితరులున్నారు.

## పంచాయతీ కార్మికుల దీక్షలకు సంఘీభావం

చౌటుప్పల్, జూలై 11 ప్రభాతవార్త


గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జాతీయ కార్యవర్గ సభ్యులు ఉజ్జిని రత్నాకర్ రావు డిమాండ్ చేశారు. కార్మికుల జెఎసి ఆద్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం 6వ రోజు దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపి ప్రసం గించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, ఎస్ఎ.రహమాన్, రొండి నర్సింహా, పాపగల్ల శంకరయ్య, బూతం నర్సింహా, రాసాల యాదయ్య, కొయ్యలగూఐడెం భిక్షం, రమేష్, దశరథ, భాస్కర్, శంకర్, మారమ్మ, యాదమ్మ, అండాలు తదితరులున్నారు.

## గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

సంస్థాన్‌నారాయణపురం, జూలై 11 ప్రభాతవార్త

రాచకొండలోని సర్వే నెం. 192,106,273 లల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పట్టాలు జారీ చేయాలని కోరుతూ మంగళవారం సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి విన్నవించారు. తాతల తరం నుంచి నేటి వరకు సదరు భూములను గిరిజన రైతులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, వెంటనే వారికి పట్టాలు అందించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, బచ్చనగోని గాలయ్య, కె.శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, పల్లె మల్లారెడ్డి, బీమనపల్లి గాలయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో గిరిజన రైతులు తదితరులున్నారు.

# మునుగోడు వార్త



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి శ్రేణులు

చండూరు రూరల్,11జులై,ప్రభాతవార్త:



చండూరు మండలం చామలపల్లి గ్రామంలో పలువురు బిజెపి శ్రేణులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో చేరారు.ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో వార్డు మెంబర్ అలిశెట్టి కృష్ణవేణి కొండల్ యాదవ్,ఎస్‌సి సెల్ మండల ఉపాధ్యక్షుడు గుండెల ప్రతాప్, యూత్ అధ్యక్షులు నాంపల్లి రమేష్, కారింగు ఆంజనేయులు, నాగటి రాంబాబు, నరాల రవి, అలిశెట్టి లక్ష్మయ్య, అలిశెట్టి వెంకటయ్య ముది గొండ కృష్ణయ్యలతో పాటు 30మంది బిజెపి కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాటం రవిగౌడ్,వార్డు మెంబర్ కాలం మల్లయ్య, యాదయ్య, లింగస్వామి, విక్రమచారి, సాయి, కాటం శేఖర్, వెంకటయ్య, ఆంజనేయులు, రమేష్,రాజు, నారసింహ,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎర్రజెల్ల లింగయ్య

చండూరు రూరల్,11జులై,ప్రభాతవార్త:



టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా ఎర్రజెల్ల లింగయ్యను ఎంపిక చేసినట్లు ఆ పార్టీ రాష్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ మంగళవారం జరిగిన టిడిపి మండల పార్టీ సమావేశంలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా అబ్బనగోని అంజయ్య, మారగొని భిక్షం, ప్రధాన కార్యదర్శిగా మారగొని పాపయ్య, అధికార ప్రతినిధిగా గంట సాయి కుమార్ ,కోశాధికారిగా కొంపల్లి జంగయ్య, కార్య నిర్వాహక కార్యదర్శులుగా కావలి భిక్షం,కలకొండ యాలాద్రి ,కార్య దర్శులుగా జాల సత్తయ్య, సాపిడి నరసింహ,కార్యవర్గ సభ్యులుగా కొలుకుల పల్లి యాదయ్య, బొడ్డు భిక్షమయ్య, కావలి వెంకన్న, సుంకరి రాములు, ఇరిగి నరేష్, గిరి భిక్షం,చెనగాని లింగయ్య, చిలుముల రాములమ్మలను ఎంపిక చేసినట్లు ఐలయ్య తెలిపారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన సిఐటియు అధ్యక్షుడు లక్ష్మినారాయణ

గుర్రంపోడ్, జులై 11, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బంది ఆరవ రోజు సమ్మె కొనసాగించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా సిఐటియు అధ్యక్షులు లక్ష్మినారాయణ సమ్మెలో పాల్గొని మద్దతు తెలపడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు మరియు ఇన్సూరెన్స్, భీమా పథకం అమలు చేయాలి. అర్హులైన బిల్ కలెక్టర్, కారోబార్లకు పంచాయితీ కార్యదర్శులు పోస్టింగ్ ఇవ్వాలి సీనియార్టి ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులైజేషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### రైతులకు అందుబాటుల ఎరువులు

**సూర్యాపేట,జులై 11, ప్రభాతవార్త :** .జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావుఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు. మంగళవారం సూర్యాపేట మండలంలోని పాత మార్కెట్ యార్డ్ లో ఉన్న ఉప్పల రామ్మూర్తి ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ జనరల్ మర్చంట్ ఎరువుల దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. వానాకాలం 20 23 సీజన్ గాను సూర్యపేట జిల్లాలోని రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయుట కొరకు దుకాణ దారుల వద్ద గల యూరియా డిఏపి కాంప్లెక్స్ చెరువుల లభ్యత స్టాకు రిజిస్టర్ లను తనిఖీ చేయడం జరిగింది ఈపాస్ మిషన్ ఎందు గల స్టాకును పరిశీలించడం జరిగింది జిల్లాలో వానాకాలం 20 23 పంటలకు సరిపడా ఎరువుల అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారి రామారావు కలెక్టర్ సూచించారు ఎరువుల దుకాణాలలో పిఏసిఎస్ లలో ఎరువుల లభ్యత మార్క్ఫెడ్ గోడౌన్లలో ఎరువుల నిల్వలు జిల్లాకు కేటాయించిన ఎరువుల గురించి కలెక్టర్ వ్యవసాయ అధికారి రామారావు నాయకులు అడిగి తెలుసుకున్నారు రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తమ ఆధార్ కార్డును పిఓఎస్ మిషన్లో నమోదు చేసుకుని ఎరువులు కొనుగోలు చేయాల్సిందిగా కలెక్టర్ సూచించారు డీలర్లు అందరూ పిఓఎస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించవలసిందిగా కలెక్టర్ తెలియ చేశారు అలాగే ఎరువుల షాపులో ఉన్న భౌతిక నిలువలను పిఓఎస్ మిషన్ నందు నిలువలకు వ్యత్యాసం లేకుండా చూడాల్సిందిగా కలెక్టర్ డీలర్లకు



ఆదేశించారు ఏ షాపులోలైనా తేడా ఉన్న యెడల చట్టప్రకారం తగు చర్యలు తీసుకుని పడతాయని కలెక్టర్ తెలిపారు వానాకాలం 20- 23 సీజన్ గాను జులై మాసం వరకు 26,922 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటివరకు 31,323 సరఫరా అవ్వగా 2,796 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేయగా ప్రస్తుతం 28,527 మెట్రిక్ టన్నుల అందుబాటులో ఉన్నాయని అలాగే ఇతర ఎరువులు డిఏపి కాంప్లెక్స్ ఎంఓపి ఎస్ఎస్పీలు జిల్లాలో అందులో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు వానాకాలం సీజన్ కు కావలసిన సరిపడా ఎరువులు విడతల వారీగా సి అండ్ డి ఏ ప్లాన్ ద్వారా జిల్లాకు సరఫరా చేయడం జరుగుతుందని జిల్లాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నట్లుగా కలెక్టర్ తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి కెటిఆర్‌కు విన్నవించిన ఎమ్మెల్యే



**కోదాడ రూరల్, జూలై 11 ప్రభాతవార్త**

కోదాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను మ ంగళవారం హైద్రాబాద్‌లో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దచెరువును ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. పట్టణంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజి, మిషన్ భగీరథ పైపు లైన్ల వల్ల రోడ్లు పాడైపోయారని తెలిపారు. పట్టణంలోని అంతర్గత సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్యలోఎ ఉన్న కోదాడ పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, దానికి అనుగుణంగా అధిక నిధులు కేటాయించి కోదాడ పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గారు కోదాడ అభివృద్ధికి సహకరిస్తామని, అధిక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# జనాభా పెరుగుదలను అరికడదాం : జిల్లా కలెక్టర్ పమేలా





**భువనగిరి, ప్రభాతవార్త :** జనాభా పెరుగుదల వలన కలిగే అవసరాలు, అనర్థాలు, సామాజిక అసమానతలు, ఆర్థిక సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. జనాభా పెరుగుదల వలన కలిగే అవసరాలు, అనర్థాలు, సామాజిక అసమానతలు, ఆర్థిక సమస్యలు, పరిపాలన అంశాలు, ప్రకృతి అవసరాలను,మౌళిక వసతులు, జీవన ప్రమాణాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జనాభా పెరుగుదలకు ప్రధాన కారణాలు నిరక్షరాస్యత, బాల్య వివాహాలు పెళ్ళి జరిగిన వెంటనే పిల్లలు కనడం, కాన్పు, కాన్పుకు మధ్య దూరం లేకపోవడం, మగపిల్లల కోసం ఎదురుచూడడం వంటి కారణాల వలన జనాభా పెరుగుదల జరుగుతుందన్నారు. 11 జూలై 2023 ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని గ్రామాలు ఆవాసాలు, పట్టణాలలో జనాభా పెరుగుదలపై ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అర్హులైన దంపతులకు కుటుంబ నియంత్రణ సంక్షేమ పద్ధతులపై అవగాహన, ఆలోచన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా వివాహ వయస్సు, బిడ్డకు, బిడ్డకు మధ్య ఎండం, కుటుంబ నియంత్రణలో మగవారి భాగస్వామ్యం గురించి అవగాహన కల్పించారు. తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై ఐయూసీడీ, పీపీఐయూసీడీ వేసేలా చూడాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.మల్లికార్జునరావు మాట్లాడుతూ .. ప్రపంచ జనాభా ప్రతి 12 సంవత్సరాలకు రూ.100 కోట్లు జనాభా అదనంగా చేరుతుందని, అయితే 1999 నుండి 95 శాతం జనాభా పెరుగుదల అభివృద్ధి చెందుతున్న దేశాలలో జరుగుతున్నది, అభివృద్ధి చెందిన దేశాలలో జనాభా పెరుగుదల రేటు చాలా తగ్గిపోయి దాదాపు నిలకడగా స్థిరంగా ఉన్నదని, దీనికి తోడు సగటు ఆయు ప్రమాణం గణనీయంగా పెరగడంతో ప్రపంచ వ్యాప్తంగా వృద్ధుల జనాభా ఆయా దేశాలకు శాపంగా మారిందని అన్నారు. ప్రస్తుతం మన దేశ జనాభా రేటు 0.99గా ఉన్నదని, మన దేశంలో ఒక్క చదరపు కిలోమీటర్ పరిధిలో 464 మంది నివసిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒక బిడ్డ తరువాత శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతి, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన దంపతులకు నగదు, ప్రశంసాపత్రాలతో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా సన్మానం జరిగింది. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి మెమోంటోలు, ప్రశంసాపత్రాలతో సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్యం అమృత మహోత్సవాల సందర్భంగా కుటుంబ నియంత్రణను సంతోషకరమైన ఎంపికగా మారుద్దామనే నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.యశోద, ప్రోగ్రాం అధికారులు డా.పరిపూర్ణచారి, డా.పాపారావు, డా.వినోద్, వైద్యాధికారులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఈటెలను కలిసిన నకిరేకల్ నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు



**నకిరేకల్, జూలై 11 ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటి చైర్మన్‌గా ఈటెల రాజేందర్ ఎన్నికైన సందర్భంగా మంగళవారం నకిరేకల్ నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు కలిసి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నకిరేకల్ నియోజకవర్గ పరిస్థితులను ఈటెల రాజేందర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో నకిరేకల్ నియోజకవర్గంలో పర్యటిస్తానని, నియోజకవర్గంలో బిజెపిని గెలిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్, చిట్యాల, రామన్నపేట,నార్కట్‌పల్లి, కట్టంగూర్, కేతేపల్లి మండలాల అధ్యక్షులు పల్స శ్రీనుగౌడ్, పొట్టపల్లి నర్సింహ్మ, తాటిపాముల శివకృష్ణ, కొరివి శంకర్, నూకల సుధాకర్‌రెడ్డి, రాచకొండ గోపి, నకిరేకల్ మండల అధ్యక్షులు యానాల శ్రీనివాస్‌రెడ్డి, చిట్యాల పట్టణ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కూరెళ్ళ శ్రీను, పిక వెంకన్న తదితరులు ఉన్నారు.

# కోదాడ ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా అప్‌గ్రేడ్

**కోదాడ రూరల్, జూలై 11 ప్రభాతవార్త**

సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న కోదాడ వాసుల కల సాకారమైంది. కోదాడ పట్టణ ప్రజలకు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఇచ్చిన హామీ సాకారం చేశారు. కోదాడ ప్రభుత్వ వైద్య శాలను 100 పడకల వైద్యశాలగా మార్చాలని మంగళవారం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ వినతి మేరకు సీఎం కెసిఆర్ వెంటనే కోదాడ ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా మారుస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి రూ. 100 కోట్లు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు విజ్ఞప్తి చేసారు. ఈ విజ్ఞప్తిని కూడా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాగా ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల ఆసుపత్రిగా మార్చడం పట్ల ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సీఎం కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఎమ్మెల్యే కృషి పట్ల కోదాడ నియోజకవర్గ ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



# ఏఎంఎన్ పోస్టుల సర్వీసులకు ఏజెన్సీల నుండి ధరఖాస్తుల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :**

నల్లగొండ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నందు 43 ఏఎన్ఎం పోస్టుల సర్వీసులకు జిల్లాలో ఎంపానెల్ లిస్టులో ఉండి అర్హత కలిగిన ఏజెన్సీలు ఈనెల 15వ తేది సాయంత్రం 5గంటల లోపు ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి నంద పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో 3 సంవత్సరాలు ఎంప్లాయిస్‌ని సప్లయ్ చేసిన అనుభవం, 2021-22, 2022-23 రెండు సంవత్సరాలలో రూ.50లక్షల వార్షిక టర్నోవర్ కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో 100మంది ఎంప్లాయిస్ ఎన్‌రోల్ అయ్యి ఉండాలని, ఈఎస్ఐ, ఈపిఎఫ్, సర్వీస్ ట్యాక్స్‌కు సంబంధిత సర్టిఫికెట్లు ఉండాలని తెలిపారు.